సాక్షి 24|7

పెద్దపల్లి


బుధవారం 23-8-2017



- వివరాలు మెయిన్‌లో▸

ప్రపంచ జానపద కళల దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖని ఆర్‌కే గార్డెన్స్‌లో 100 మంది కళాకారులు 100 నిమిషాల పాటు ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ రికార్డ్సులో స్థానం దక్కింది.
–గోదావరిఖని (రామగుండం)

మిషన్ వెరీ స్లో!



పై చిత్రంలో కనిపించేది సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి చెరువు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండో పెద్ద చెరువు. పెద్దపల్లి జిల్లాలో మొదటిది. మిషన్ కాకతీయ ఫేజ్– 3 కింద రూ.55 లక్షలతో గత వేసవిలో ఈ చెరువులో పనులు చేపట్టారు. 600ఎకరాల విస్తీర్ణంలో ఉండే ఈ చెరువు పూడికతో నిండిపోయింది. ఐదు తూములకు గాను మూడు తూములు రిపేర్‌కు వచ్చాయి. పూడిక తీసి, తూముల మరమ్మతు చేయాల్సి ఉండగా అవేవీ జరగలేదు. గతంలోనే ఉపాధి హామీ పథకం కింద మట్టి తీసిన ప్రాంతాల్లోనే పనులు చేసి మమ అనిపించారు. దాదాపు రెండు, మూడు ఎకరాల్లో మాత్రమే పనులు చేశారని, పనుల్లో అక్రమాలు చోటుచేసుకొన్నాయని అప్పట్లోనే గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో వర్షాలు కురవడంతో పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం అతిపెద్ద చెరువులో 20 శాతం మేర మాత్రమే నీళ్లు ఉన్నాయి. - సాక్షి, పెద్దపల్లి

- వివరాలు 2లో▸

మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



హామీలన్నీ నెరవేర్చాం

• మక్కాన్‌సింగ్ ఠాకూర్

పాలకుర్తి(రామగుండం): 'కేశోరాం' కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ అన్నారు. మంగళవారం కేశోరాం పర్మినెంట్ - మిగతా 2లో▸

మినీ FOCUS కళతప్పిన 'సాగరం' - వివరాలు 7లో▸

'కాళేశ్వరం'పై ఉత్కంఠ

- నేడు పెద్దపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ
- సక్సెస్ కోసం అధికార పక్షం
- అడ్డుకునేందుకు విపక్షాలు

మంథని/పెద్దపల్లి: గోదావరినదిపై కాళేశ్వరం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లాలో వివిధ చోట్ల నిర్మించే బ్యారేజీల నిర్వాసితులతో బుధవారం జిల్లా కేంద్రం పెద్దపల్లిలోని రాఘవాపూర్ రెడ్డిఫంక్షన్ హాల్‌లో అభిప్రాయసేకరణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నిర్వాసితుల తోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు - మిగతా 2లో▸

‘మిషన్’ వెరీ స్లో!

సాక్షి, పెద్దపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ జిల్లాలో అంతగా సత్ఫలితాలు ఇవ్వలేకపోయింది. చాలా చెరువుల్లో ఇప్పటికీ పనులు చేపట్టక, పూర్తికాకపోగా, పనులు జరిగిన చోట కూడా కాంట్రాక్టర్ల కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ కాకతీయ ప్రభావం జిల్లాలో పెద్దగా కనిపించడం లేదు. చెరువుల్లో పూర్తిస్థాయిలో మరమ్మతు పనులు జరగకపోవడం, కాలువలు పూడుకుపోవడం లాంటి కారణాలతో చాలా చెరువుల్లో నీళ్లు చేరలేదు. సాధారణ వర్షాపాతానికి తక్కువగా వర్షాలు కురవడం కారణమని చెబుతున్నా, కరీంనగర్,జగిత్యాల జిల్లాలతో పోలిస్తే జిల్లా పరిస్థితి అధమంగా ఉంది. మిషన్ కాకతీయ మూడు విడతల్లో దాదాపు ఐదు వందల చెరువుల్లో మరమ్మతు పనులు చేపట్టారు. కాని కొన్ని మినహా చాలా చెరువుల్లో పై పై మెరుగులతోనే పనులు సరిపెట్టారనే ఆరోపణలున్నాయి. దీనితో జిల్లాలో మిషన్ లక్ష్యాలు ఆశించిన రీతిలో నెరవేరలేదు. ఫేజ్ 3లో చేపట్టిన చెరువుల్లో చాలా చోట్ల పనులు 25 శాతం కూడా పూర్తి కాలేదు. ఫలితంగా ఈ సారి చెరువులు నిండి, నీటికి కొరత ఉండదని భావించిన రైతులకు నిరాశే ఎదురైంది.

నీటికి కటకట: జిల్లాలో 1185 చెరువులు ఉండగా, మంగళవారం నాటికి చాలా చెరువులు నీటికి కటకట లాడుతున్నాయి. రాష్ట్రస్థాయిలో అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం 1076 చెరువుల్లో 25 శాతం, అంతకన్నా తక్కువ నీళ్లు నిలువ ఉన్నాయి. 75 నుంచి 100 శాతం నిండిన చెరువులు 24 కాగా, మిగులు నీళ్లున్న చెరువులు కేవలం ఐదు మాత్రమే కావడం గమనార్హం. ఈ అధికారిక లెక్కల ప్రకారమే వేయికి పైగా చెరువులు నీటి కోసం కటకటలాడుతున్నాయి. ఆర్భాటంగా చెప్పుకొంటున్న మిషన్ కాకతీయ పనుల ఫలితాలు జిల్లాలో జాడలేకుండా పోయాయి.

హామీలన్నీ నెరవేర్చాం

▶మొదటిపేజీ తరువాయి

కార్మికసంఘం ఎన్నికల గేట్ మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. 216 మంది పర్మినెంట్ కార్మికులకు గాను 144 మందికి గ్రేడింగ్ ఇప్పించడంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదుగురు కార్మికులకు ఐదో గ్రేడ్‌గా పదోన్నతి కల్పించామన్నారు. దివంగత నేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం స్ఫూర్తితో కార్మికులకు సైతం కార్పొరేట్ వైద్యం అందేలా మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని వివరించారు. మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కార్మికులను ప్రలోభపెట్టే ప్రయత్నం చేసే నాయకులను నమ్మొద్దని సూచించారు. గురువారం జరగనున్న ఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపిస్తే 20 మంది కార్మికులకు నూతనంగా పదోన్నతి కల్పించడం, కార్మికుల బోనస్‌ను రూ. 10 వేలు నుంచి రూ. 32వేలు ఇప్పిస్తామన్నారు, అంతేకాకుండా కార్మికుల రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్సరాలకు పెంచుతామని హామీ ఇచ్చారు. అంతకుముందు ఎన్నికల అధ్యక్ష అభ్యర్థి బయ్యపు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల అధికారంలో ఉన్న తమ యూనియన్ అవినీతి రహిత పాలనను అందించిందని, కార్మికులకు మెరుగైన బోనస్, గ్రేడింగ్స్, ఇంక్రిమెంట్స్ ఇప్పించామని తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ముల్కల కొంరయ్య, సర్పంచులు పర్లపల్లి శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, గంగాధర రమేష్, ఎంపీటీసీ శేర్ల కొంరయ్య, నాయకులు అల్లెంకి రాజయ్య, గంధం ఆంజనేయులు, వీరేందర్‌సింగ్, గద్దాల నగేష్, నర్సింహరెడ్డి, బయ్యపు జగన్మోహన్‌రెడ్డి, కొండ్ర శంకర్, బాలసాని కుమార్, మల్లెత్తుల శ్రీనివాస్, పుప్పాల దయానంద్, బొడ్డు శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు.



100 పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రికి చర్యలు

- జాతీయ కనీస వేతనాల బోర్డు చైర్మన్ గోవర్ధన్

పెద్దపల్లిరూరల్: ప్రాంతమైన రామగుండంలో కార్మికులకు మెరుగైన వైద్యమందించేందుకు 100 పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని కనీస వేతనాల బోర్డు చైర్మన్ గోవర్ధన్ తెలిపారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ హమాలీలను కలుసుకొని మంగళవారం వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పీఎఫ్ చెల్లించి పెన్షన్ సదుపాయాన్ని పొందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రమాదాలకు గురైన కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన సేవలు ఉచితంగా అందించేందుకు ఈఎస్‌ఐ ఆస్పత్రులు అందుబాటులో ఉంటాయన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న రామగుండంలో 100 పడకలతో కొత్తగా ఆస్పత్రిని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చేతివృత్తుల పనివారు కేవలం రూ. 60 ప్రీమియం కడితేనే రూ. 6 లక్షల బీమా వచ్చేలా పథకాలకు రూపకల్పన చేసినట్లు వివరించారు. పెద్దపల్లి రైల్వే ప్లాట్‌ఫాం నిర్మించేందుకు నిధులు మంజూరయ్యేలా తనవంతు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దుగ్యాల ప్రదీప్‌కుమార్, బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూర్ల లక్ష్మీనారాయణ, ఠాకూర్ రాంసింగ్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, శిలారపు పర్వతాలు, దాడి సంతోష్, బండి శ్రీనివాస్, జక్కుల శ్రీకాంత్, రాజం మహంత కృష్ణ, కళ్యాణ్, రాజన్న, శ్రీనివాస్, రవి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



గోదావరిఖని: అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చిస్తున్న ఆవుల గోవర్ధన్

బ్యాంకుల ద్వారానే వేతనాలు

గోదావరిఖని(రామగుండం): రామగుండం ఫర్టిలైజర్స్, కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేతనాలను అమలు పర్చాలని, వచ్చే అక్టోబర్ నాటికి అందరికి బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ కార్యాలయంలో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కాంట్రాక్టు సంస్థలు వేతనాలను అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వచ్చే నెలలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ ఆర్‌ఎఫ్‌సీఎల్ పర్యటనకు రానున్నారని, ఈలోగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు భంగార్, కుమార్, బీఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, కల్లోల్ భట్టాచార్య, శ్రీనివాస్, బూర్ల లక్ష్మీనారాయణ, క్యాతం వెంకటరమణ, ఏనుగు రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌ఎఫ్‌సీఎల్ కంపెనీలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను ఆవుల పరిశీలించారు. సౌకర్యాలు సరిగ్గాలేవని కాంట్రాక్టు సంస్థల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని ఇండస్ట్రీయల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్.రవీందర్ కోరారు. ఈమేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జి.రాములు, పి.శంకరయ్య, కె.సంజీవ్, సలీం పాల్గొన్నారు.

గుడుంబా రహిత సమాజాన్ని నిర్మించాలి

- ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని(రామగుండం): గుడుంబా రహిత సమాజాన్ని నిర్మించాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ సూచించారు. గుడుంబా అమ్మకాలు జరిపి ప్రస్తుతం నిలిపివేసిన వారికి వందశాతం సబ్సిడీతో రూ.రెండు లక్షల చొప్పున రుణ సౌకర్యాన్ని కల్పించగా, మంగళవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ఆయన ప్రొసిడింగ్స్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. గతంలో తెలంగాణ పల్లెల్లో, పట్టణాల్లో గుడుంబా మహమ్మారిలా వ్యాపించి ఉండేదని, దానిని నామ రూపాల్లేకుండా చేయాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ సకల్పం మేరకు ఎక్సైజ్ శాఖ అవిశ్రాంతంగా శ్రమించి విజయం సాధించిందని తెలిపారు. రామగుండం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుండుంబా అమ్మకాలు లేకుండా చేశారని, అయితే గుడుంబాపై ఆధారపడి నిరాశ్రయులైన వారి సంక్షేమం గురించి ఆలోచించిన ప్రభుత్వం గొప్ప మనస్సుతో గుడుంబా ప్రభావిత వ్యక్తుల కోసం పునరావాస పథకంను రూపొందించిందన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నాలుగు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 148 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, అందులో రామగుండం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 38 మంది ఉన్నారన్నారు. వీరిలో 29 మంది లబ్ధిదారులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రుణం పొందిన వారు దానిని సద్వినియోగం చేసుకుంటున్నారా ? లేదా ? అని ప్రతీ నెలా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, మహిళ, శిశు సంక్షేమ విభాగం రీజినల్ ఆర్గనైజర్ మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు ముప్పిడి సత్యప్రసాద్, అడ్లూరి రవి, సిబ్బంది పాల్గొన్నారు.



పత్రాలు అందజేస్తున్న సోమారపు సత్యనారాయణ

‘అమృత్’ పురోగతిపై సమీక్ష

గోదావరిఖని(రామగుండం): రామగుండం కార్పొరేషన్‌లో అమృత్ పథకం పురోగతిపై ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. గౌతమినగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లు, మున్సిపల్ ఇంజినీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుల్లో రూ.46 వేల కోట్లతో తెలంగాణలోని ప్రతి ఇంటికి నీరందించే మిషన్ భగీరథ కార్యక్రమం తొలి ప్రాధాన్యంలో ఉందన్నారు. మూర్మూర్ వద్ద రూ.110 కోట్లతో చేపట్టిన పంప్‌హౌస్ పూర్తయ్యిందని, కేవలం పంపులు బిగించడమే మిగిలిందని, రాబోయే మూడు నెలల్లో రామగుండం కార్పొరేషన్‌కు 50 ఎంఎల్‌డీ నీళ్లు అందుబాటులోకి వస్తుందని, ఇప్పటి వరకు ఉన్న 20 వేల మంచినీటి కనెక్షన్లకు అదనంగా మరో 20 వేల నుంచి 25 వేల కొత్త కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. నీరు అందుబాటులోకి వచ్చే సమయానికి అవసరమున్న అన్ని చోట్ల పైపులైన్ల ఎక్స్‌టెన్షన్ చేయడంతోపాటు పాత లైన్ల స్థానంలో కొత్త లైన్లు వేయాల్సి ఉంటే పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఈఈలు ఈ విషయంలో దృష్టిపెట్టి తప్పనిసరిగ్గా అవసరమున్న చోటనే పైపులైన్లు మార్చాలని సూచించారు. 24 గంటల మంచినీటి సరఫరా అమలు చేయడానికి కొత్తగా మంచినీటి సరఫరా లైన్లు వేసిన అల్లూరు, మారేడుపాక వంటి ప్రాంతాలతోపాటు మున్సిపల్ ట్యాంక్ కింద లక్ష్మీనగర్, ఇతర ప్రాంతాలలో మంచినీటి సరఫరా అమలు చేయడానికి అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎస్ఈ మల్లికార్జునుడు, ఈఈ మహేందర్, పబ్లిక్ హెల్త్ ఈఈ భద్రయ్య, డీఈ సంపత్‌రావు, ఏఈ మానిక, ఎల్ అండ్‌టీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

‘కాళేశ్వరం’పై ఉత్కంఠ

▶మొదటిపేజీ తరువాయి

తమ అభిప్రాయాలు వెల్లడించవచ్చన్నారు. ఉదయం 11 గంటల నుంచి ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వివరించారు.

సర్వత్రా ఉత్కంఠ

ప్రజాభిప్రాయ సేకరణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కాలుష్య నియంత్రణ బోర్డు ప్రాజెక్టు ముంపు ప్రభావిత గ్రామాల్లో ఈ నెల 22 నుంచి 26 వరకు 15 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుంది. పెద్దపల్లి జిల్లా పరిధిలో నిర్మాణంలో ఉన్న సుందిళ్ల బ్యారేజీ (సిరిపురం), కాసిపేట, గోలివాడ పంపుహౌస్‌ల పరిధిలోని గ్రామాల ప్రజల నుంచి ప్రజాభిప్రాయం నమోదు చేసుకోనుంది. ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ప్రజలు ప్రాజెక్టు అవసరాన్ని తెలిపేలా అధికార పార్టీ నేతలు ఆయా గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మంగళవారం మంథని గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలు తమ అభిప్రాయాన్ని స్వచ్ఛందంగా తెలిపేందుకు ముందుకు వస్తున్నారని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తూ వారిని తప్పుతోవ పట్టిస్తున్నాయని తెలిపారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తమ డైరెక్షన్‌లో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. మరోవైపు ఆయా పార్టీల నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తున్నారు.

ఘరానా దొంగ అరెస్ట్

- తాళం వేసిఉన్న ఇళ్లే ఇతడి టార్గెట్
- 14చోరీల్లో నిందితుడు
- రూ. 4.51 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ


దొంగను అరెస్టు చూపుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి, ఏసీపీ తిరుపతి

కరీంనగర్‌క్రైం: ఇళ్లలో విలువైన వస్తువులు చోరీలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఘరాన దొంగను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ. 4.51 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. కమిషనరేట్ హెడ్‌క్వార్టర్‌లో సీపీ కమలాసన్‌రెడ్డి నిందితుడిని అరెస్టు చూపి వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని వెల్లుల గ్రామానికి చెందిన బోదాసు పోశాని, కోటయ్య ల కుమారుడు మహేశ్(24).మహేశ్ తండ్రికోటయ్య, పోశానికి హత్యచేసి 2007లో జైలుకు వెళ్లాడు. అప్పటి నుంచి మహేశ్ నిజామాబాద్ జిల్లా భీంగల్‌లోనిబంధువుల ఇంట్లో ఉండేవాడు. ఈ క్రమంలో ఒకరోజు వరుసకు సోదరుడు అయ్యే వ్యక్తి జేబుల్లోంచి మొదటి సారి వెయ్యి రూపాయలు చోరీ చేసి ఇంట్లోంచి పారిపోయాడు.

2016 నుంచి చోరీలు

అప్పటి నుంచి పలు ప్రాంతాల్లో లారీ క్లీనర్‌గా పని చేశాడు. తరువాత ఎవరూ పని ఇవ్వకపోవడంతో 2016 నుంచి చోరీలు చేయడం ప్రారంభించాడు. తాళం వేసిన ఇళ్లు టార్గెట్ చేసుకుని విలువైన వస్తువులు చోరీ చేసేవాడు. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. కరీంనగర్‌లో 7, జగిత్యాలలో 4, నిజామాబాద్ లో 3 చోరీలు చేశాడు. అతని కదిలికలపై నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం ఉదయం చొప్పదండిలో అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.4.51 లక్షల విలువైన వస్తువులు, మూడు మోటార్‌సైకిళ్లు, రెండుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహేశ్‌ను మార్చడానికి జైలు అధికారులతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సీపీ తెలిపారు. మహేష్‌ను చాకచక్యంగా పట్టుకున్న చొప్పదండి సీఐ రమేశ్, ఎస్సై చంద్రశేఖర్‌లకు సీపీ నగదు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, చొప్పదండి సీఐ రమేశ్, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లకు తాళంవేసి వెళితే సమాచారం ఇవ్వాలి

ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళితే ఇంటి యాజమానులు పోలీసులకు సమాచారం అందించాలని కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఇళ్లలో విలువైన వస్తువులు ఉంచి వేసి వెళ్లరాదని సూచించారు. తాళం వేసి రోజుల తరబడి ఇతర ప్రాంతాలకు వెళితే పోలీసులకు సమాచారం అందించినట్లయితే పెట్రోలింగ్ బృందాలు ప్రత్యేక నిఘా వేసి ఉంచుతారని పేర్కొన్నారు.

కరుడుగట్టిన నేరస్తులపై పీడీయాక్ట్

తరచు నేరాలకు పాల్పడే వారిపై ఇప్పటికే పలు పీడీ యాక్ట్ అమలు చేశామని మున్ముందు మరిన్ని అమలు చేస్తామని సీపీ తెలిపారు. పీడీ యాక్ట్ అమలు చేయడం వల్ల చోరీలు, దోపిడీలు నియంత్రణలోకి వచ్చాయని పేర్కొన్నారు. ఇళ్లు అద్దెకిచ్చే వారు పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు.

చడ్డర్ గ్యాంగ్ కోసం ప్రత్యేక బృందం

కరీంనగర్‌లో చడ్డర్లు అడ్డం పెట్టి చోరీలుకు పాల్పడిన చడ్డర్ గ్యాంగ్‌కు సంబంధించిన సమాచారం సేకరించామని వారిని పట్టుకోవడానికి పోలీసు ప్రత్యేక బృందం బిహార్‌కు వెళ్లిందని సీపీ తెలిపారు. వీరిపై ఇప్పటికే అనేక రకాల సమాచారం సేకరించి ఉంచామని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

మీడియాపై కామెంట్ చేసిన వారు గుర్తింపు

కొద్ది రోజుల క్రితం విద్యార్థి సంఘాల ధర్నా చేసిన క్రమంలో అ ఫొటోలు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారని దీనికి కొందరు అసభ్యకరంగా పోస్టులు పెట్టారని దీనిపై వన్‌టౌన్‌లో కేసు నమోదు అయింది. మీడియాపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన ముగ్గురిలో ఒకరిని గుర్తించామని చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించామని త్వరలో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తామని తెలిపారు.

నేను సైతంనకు రూ.1.5 లక్షల విరాళం

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ గంటల అనితరమణారెడ్డి, ఎంపీటీసీ కొమ్మళ్ల రాజేశ్వరీరాజేశం మంగళవారం కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డికి రూ. 1.5 లక్షల విరాళం చెక్కు ద్వారా అందజేశారు.

అప్పుల బాధతో యువ రైతు బలవన్మరణం


ప్రదీప్‌రెడ్డి మృతదేహం

హుజూరాబాద్‌రూరల్: విధి ఆ కుటుంబంపై పగబట్టింది.సాగు కోసం చేసిన అప్పు అతడికి మెడకు ఉరితాడైంది. చేసిన అప్పు వడ్డీలు రోజూరోజూకి పెరిగిపోతుండడంతో మనస్తాపం చెందిన ఆ యువరైతు ఉసురు తీసుకున్నాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం జూపాక గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తలపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సుంకరి ప్రదీప్‌రెడ్డి(38) అలియాస్ రూపురెడ్డి ప్రదీప్‌రెడ్డి తనకున్న ఐదెకరాలలో వరి సాగు చేస్తున్నాడు. పెట్టుబడులకు రూ. 10 లక్షల అప్పు చేశాడు. వడ్డీలు రోజూరోజూకి పెరుగుతుండటంతో మనోవేదనకు గురయ్యాడు. తనభార్యాపిల్లల ఆలనపాలన అత్తమామలు చేసుకోవాలని సూసైడ్ నోట్ రాసి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి మామ సుంకరి ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా మృతుడి భార్య అనితకు మానసికంగా ఎదుగుదల లేదు. వీరికి ప్రత్యూష(8), ప్రనూష(11) కుమార్తెలు ఉన్నారు.కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఒంటరి జీవితం వద్దని..

- కిరోసిన్ పోసుకుని బాలిక బలవన్మరణం
- గతంలో అమ్మానాన్న మృతి
- చిన్ననాటి నుంచి హాస్టల్ చదువులు
- ఒంటరితనం భరించలేక అఘాయిత్యం


మరియ(ఫైల్)

కొడిమ్యాల(జగిత్యాల): చిన్నతనంలో దూరమైన అమ్మానాన్నలు.. బుద్ధి ఎరిగినప్పటి నుంచి హాస్టల్‌లోనే చదువులు. బిడ్డాఅనే పలుకరింపు లేదు. అప్యాయత అనురాగాలకు నోచుకోలేదు.ఫలితంగా మానసికంగా కుంగిపోయింది. ఒంటరి జీవితం వద్దనుకుంది. ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. చివరకు ఆ బాలిక తన అమ్మానాన్నల వద్దకు వెళ్లిపోయింది. ఈ విషాద ఘటన కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి వరలక్ష్మి, రాజయ్య దంపతుల కుమార్తె మరియ (17). మరియ తల్లి వరలక్ష్మి 13ఏళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్య చేసుకుంది. రాజయ్య నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.ఎఁరియకు తల్లి లేకపోవడంతో చిన్నతనం నుంచి ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుకుంటోంది. ప్రస్తుతం కథలాపూర్ మండలంలోని మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. నెలరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో తన అమ్మమ్మ అయిన రామంచ హన్మవ్వ తన స్వగ్రామమైన కొడిమ్యాలకు తీసుకొచ్చింది. అనారోగ్యబాధ, ఒంటరితనాన్ని భరించలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. అరుపులు విన్న చుట్టుపక్కలవారు వచ్చేసరికి మృతిచెందింది. సమాచారం అందుకున్న ఎస్సై పబ్బా కిరణ్‌కుమార్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతురాలి అమ్మమ్మ హన్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

అల్లునూర్ చెరువులో చేపల మృత్యువాత

- లక్షల రూపాయల నష్టం
- ఆందోళనలో మత్స్యకారులు


మృతిచెందిన చేపలు

అల్లునూర్(మానకొండూర్): తిమ్మాపూర్ మండలం అల్లునూర్ గ్రామంలోని మామిడి కుంట చెరువులో రెండు రోజులుగా చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు తెలిపారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాలు మామిడి చెరువులో చేపలు పెంచుతూ జీవనోపాధి పొందుతున్నాయి. గతేడాది రూ.5 లక్షల విలువైన చేపపిల్లలు చెరువులో పోశారు. ప్రస్తుతం అవి కిలో నుంచి రెండు కిలలో బరువు పెరిగాయి. ఈ క్రమంలో రెండు రోజులుగా అనూహ్యంగా చెపలు మృతి చెందుతున్నాయి. ఏ కారణం లేకుండా రెండు రోజుల్లో సుమారు టన్ను చేపలు మృత్యువాతపడ్డాయని మత్స్యకారులు తెలిపారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేపలు ఇలాగే మృత్యువాత పడితే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చేపల మృతికి కారణం తెలుసుకుని మిగిలిన చేపలైనా మృతిచెందకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే..

మామిడి చెరువులో చేపలు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం చెరువును పరిశీలించారు. మృతికి కారణాలు తెలుసుకుని వెంటనే సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఇప్పటి వరకు మృతిచెందిన చేపలకు తమకు పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యేను కోరారు. నష్టపోయిన మత్స్యకారులను ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ప్రేమపేరుతో వేధించిన వ్యక్తిపై కేసు

జగిత్యాల క్రైం: జగిత్యాల మండలం ధరూర్‌కు చెందిన ఓ యువతిని ప్రేమపేరుతో వేధించిన మేదరి గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన యువతిని కొద్దికాలంగా ప్రేమపేరుతో వేధించడంతో పాటు తనను ప్రేమించకుంటే యువతి తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడు. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గణేశ్‌పై కేసు నమోదు చేశారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు

జగిత్యాలక్రైం: జగిత్యాల మండలం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల తిరుపతిరెడ్డి వద్ద అప్పు తీసుకున్న ఏనుగు లక్ష్మారెడ్డికి ఆరునెలల జైలుశిక్షతో పాటు రూ.1.75 లక్షల జరిమానా విధిస్తూ రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి సతీశ్‌కుమార్ మంగళవారం తీర్పు వెలువరించారు. కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల తిరుపతిరెడ్డి వద్ద ఏనుగు లక్ష్మారెడ్డి 2014లో రూ.1.20 లక్షలు అప్పు తీసుకొని ఆరునెలల తర్వాత రూ.1,33,500 మొత్తానికి చెల్లని చెక్కు ఇచ్చాడు. చెక్కు బ్యాంక్ ఖాతాలో వేయగా డబ్బులు లేకపోవడంతో బౌన్స్ అయింది.తిరుపతిరెడ్డి చెక్‌బౌన్స్ కేసు వేశారు. మంగళవారం కోర్టులో నేరం రుజువు కావడంతో లక్మారెడ్డికి ఆరునెలల జైలుశిక్షతో పాటు రూ.1.75 లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

కొండచిలువ హతం



ధర్మపురి: మండలంలోని దోనూర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులు కొండ చిలువను చంపేశారు. గ్రామ శివారులోని పొలం గట్లపై వెళ్తుండగా మహిళా రైతులు గమనించి పరుగులు తీసారు. సమీపంలో ఉన్న రైతులు అక్కడకు చేరుకొని కొండచిలువను హతం చేశారు.

బైక్ దొంగతనం కేసులో నిందితులకు జైలు

హుజూరాబాద్‌రూరల్: బైక్ దొంగతనం కేసులో ముగ్గురు నిందితులకు నెలరోజుల పాటు జైలు శిక్ష విధించటంతో పాటు ఒకొక్కరికి రూ. 500ల జరిమానా విధిస్తూ మంగళవారం మున్సిఫ్ మేజిస్ట్రేట్ జి. రాధిక తీర్పును వెల్లడించారు. పాత కరీంనగర్ జిల్లా పరిధిలోని కమలాపూర్, గూడురు గ్రామాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన పి. రవివర్మ, ఎండీ ముజాహిద్, పృధ్వీని కమలాపూర్ ఎస్ఐ గణేశ్ అరెస్టు చేసి చార్జి షీట్ దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు.

రోడ్డు ప్రమాదంలో పాదచారి దుర్మరణం


సోమయ్య మృతదేహం

మెట్‌పల్లి : మండలంలోని ఆరపేట గ్రామంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్ల సోమయ్య (58) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... సిరిసిల్ల జిల్లా చీర్లవంచకు చెందిన సోమయ్య ఉపాధి నిమిత్తం నాలుగు నెలల క్రితం భార్య వరలక్ష్మీతో కలిసి ఆరపేటకు వచ్చాడు. మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన రోడ్డు దాటుతుండగా కోరుట్ల వైపు నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే సంఘటనలో మరో దిచక్ర వాహనాన్ని కూడా కారు ఢీ కొట్టగా, దానిపై ఉన్న కోరుట్లకు చెందిన చాంద్‌బాషా అనే వ్యక్తి గాయపడ్డాడు. ప్రమాద స్థలాన్ని ఎస్ఐ అశోక్ పరిశీలించి సోమయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

- ముగ్గురికి గాయాలు
- ఆస్పత్రికి తరలింపు

కోనరావుపేట(వేములవాడ): కోనరావుపేట మండలంలోని సుద్దాల, మంగళ్లపల్లి గ్రామాల్లో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. మంగళవారం ముగ్గురిపై దాడిచేసి గాయపరిచింది. కోనరావుపేట మండలం సుద్దాలకు చెందిన నీరటి లావణ్య మంగళవారం సాయంత్రం అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్లిన తన కూతురు వెన్నెల ను ఇంటికి తీసుకువస్తుండగా దారిలో పిచ్చికుక్క దాడి చేసింది. ఇదే మండలంలోని మంగళ్లపల్లి గ్రామానికి చెందిన బాదినేని లలిత చేను వద్ద పనులు చేస్తుండగా పిచ్చికుక్కదాడి చేసింది.వీరిని సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 అర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ‌గాతగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ అంతంత మాత్రంగా సాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	06	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	48	750
నందీశ్వర సాధారణ	46	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారాణ	10	350
లక్ష్మీగణపతి	48	250
పార్వతీపురం	43	200
శివపురం	47	150
శంకరపురం	59	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			

- కరీంనగర్



Padi-Panta

వరిలో నీటి యాజమాన్య పద్ధతులు



డాక్టర్ శ్రీధర్

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లాలో లభ్యమయ్యే నీటిలో 95శాతం వ్యవసాయ రంగానికే వినియోగిస్తున్నారు. ఇందులో 65శాతం నీటిని వరిసాగుకే ఉపయోగిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగకమానదు. ఇందులో 40 శాతం నీటిని మాత్రమే సక్రమంగా ఉపయోగిస్తుండగా.. మరో 25 శాతం వృథా అవుతుండటం ఆందోళనను కలిగిస్తోంది. ఈనేపథ్యంలో వరిసాగులో నీటి వినియోగంపై పెద్దపల్లి జిల్లా కూనారాం వ్యవసాయ పరిశోధనస్థానం వరి శాస్త్రవేత్త శ్రీధర్ సిద్ధి పలు విషయాలు వివరించారు.

వరిలో నీటి వినియోగం ఎక్కువ..

వరిలో నీటి వినియోగం రోజుకు సుమారు 6–10 మి.మీ ఉంటుంది. ఒక కిలో బియ్యం ఉత్పత్తికి 4000–5000 లీటర్ల నీరు అవసరం కాగా.. దేశంలో 15వేల లీటర్లు వాడుతున్నారని పరిశోధనలో తేలింది. వరికి నీటి వాడకం మిగతా ఆహారధాన్యాల పంటలతో పోల్చితే 3–4 రేట్లు ఎక్కువగా వాడుతున్నారు. రానున్న కాలంలో వ్యవసాయరంగానికి ఇప్పుడు అందుతున్న సాగునీటి లభ్యతతో పోల్చితే 15శాతం తగ్గుతుంది. అధిక నీటిని తీసుకునే వరిసాగులో ఇప్పటినుండే రైతులు అప్రమత్తమై యాజమాన్యపద్ధతులు పాటించాల్సిన అవసరముంది.

వివిధ దశల్లో నీటి అవసరం

వరికి వివిధ దశల్లో నీటి అవసరం 1250 మి.మీ ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. నారుమడికి 50 మి.మీ, వరి పెరుగుదలకు 600 మి.మీ, వృథాగా భూమిలో ఇంకే నీరు 400 మి.మీ ఉంటుందని అంచనా. తేలిక నేలల్లో వరి పండించాల్సి వచ్చినప్పుడు చెరువులో మట్టిని తొలి, అనంతరం పచ్చి రొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు వేసి బాగా దున్ని చదును చేస్తే ఇంకే నీటిని 25 శాతం వరకు తగ్గించవచ్చు. నేలను ఒక అడుగులోతు నీటితో తడిపితే ఇసుకనేలల్లో అంగుళం నీరు, గరపనేలల్లో ఒకటిన్నర అంగుళం, బంక నేలల్లో రెండుఅంగుళాల నీరునిల్వ ఉంటుంది. ఇలా భూమిలో ఉన్న నీరు మొక్కకు ఉపయోగపడుతుంది.

వివిధ దశలో నీటి వినియోగం

వరిలో నాటు వేసేప్పుడు ఎక్కువ నీరు ఉంచకుండా, పల్చటి నీటి పొర ఉంచి మొక్కలను నాటాలి. దీంతో మొక్కలు సరైన లోతులో నాటేందుకు వీలుంటుంది. నాటు వేసిన తర్వాత 5రోజుల వరకు 5 సెం.మీ లోతు నీరుండాలి. పిలకలు పెరిగే దశలో అంటే ఆరో రోజు నుంచి 40–50రోజుల వరకు మడిలో 2 సెం.మీ లోతు మించకుండా నీరుండాలి. పిలకలు తొడిగే సమయంలో నీరు ఎక్కువగా ఉంటే పిలకల అంకురాలు నీటిలో మునిగిపోవడంతో పిలకల సంఖ్య తగ్గి దిగుబడి తగ్గుతుంది. ఈ దశలోనే పంట ఎత్తు పెరుగుతుంది. ఈ దశలో పంట నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి. లేదంటే దిగుబడి 30 శాతం తగ్గిపోతుంది. వరిలో అంకురం దశ, చిరుపొట్ట దశ, పూత దశలు ప్రధానమైనవి. ఈ దశలకు వరి పంట చేరే సరికి నీటి అవసరం బాగా పెరుగుతుంది. ఈ దశల్లో పంటకు 5 సెం.మీ కంటే తక్కువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ దశల్లో పంట నీటి ఎద్దడికి గురైతే దిగుబడి 50–60 శాతం పడిపోతుంది. పూత పూర్తయిన 21 రోజుల తర్వాత పొలంలో నీటిని క్రమంగా తగ్గించాలి. దీంతో పంటంతా ఒకేసారి పక్వానికి వచ్చి ఒకేసారి కోతకు వస్తుంది.



ఇలా వరిపొలంలో నీరుండాలి

సాగునీటి వినియోగాన్ని ఇలా పెంచవచ్చు..

వరి పంటకు పైపాటుగా నత్రజని ఎరువులు వేసేటప్పుడు నీరు తీసి బురద పదునులో వేసి 24గంటల్లో నీటి తడి పెట్టాలి. రసాయన మందులు మొక్కకు సరిగ్గా అందుతాయి. ఎక్కువనీరు పెట్టి విలువైన మందులు పొలంలో చల్లితే నీళ్ల ద్వారా మందుసైతం పక్క పొలంలోకి కొట్టుకుపోయే అవకాశముంది. కలుపు మందులు లేదా క్రిమిసంహారక గుళికలు వేసేటప్పుడు పొలంలో 2–3 సెం.మీ లోతున నీరుండేటట్లు చూడాలి. ఈనీరు భూమిలో పూర్తిగా ఇంకేవరకు మళ్లీ నీరు పెట్టవద్దు. దోమపోటు ఎక్కువగా ఆశించే ప్రాంతాల్లో పిలకలు వేసే దశలో నీరు పెట్టకుండా పంటను అడపదడపా ఆరబెట్టాలి. మెరుగైన సేద్య పద్ధతుల ద్వారా వరిలో సాగునీటిని 15–30 శాతం వరకు ఆదా చేయవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735

పెద్దపల్లి టౌన్ : 9494494498

పెద్దపల్లి అర్బన్ : 9393746070

పెద్దపల్లి రూరల్ : 97053 46653

సుల్తానాబాద్ : 9949627020

గర్రెపల్లి : 9494722433

కాల్వశ్రీరాంపూర్ : 97053 46655

ఎలిగేడు : 97053 46657

జూలపల్లి : 94419 25698

ఓదెల : 9963 557644

ధర్మారం : 9705346606

అప్‌గ్రేడ్ ఎప్పుడు?

- పెద్దపల్లికి రూరల్ సర్కిల్ ఏర్పాటులో జాప్యం
- జిల్లా కేంద్రమైనా దక్కని హోదా

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటించకముందే ప్రతిపాదించిన పోలీస్ రూరల్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటును అధికారులు మరిచిపోయారు. ఉమ్మడి జిల్లాలోని హుజూరాబాద్, జమ్మికుంట, వేములవాడ, కోరుట్ల, మెట్పల్లి, సిరిసిల్ల, ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లలో రూరల్ సర్కిల్ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. నాలుగేళ్ల క్రితం అప్పుడే పెద్దపల్లిలో సైతం రూరల్ సర్కిల్ ఏర్పాటును పరిశీలించిన అధికారులు కేవలం పెద్దపల్లిని వదిలేశారు. జిల్లా కేంద్రం ఏర్పాటై 9 నెలలు పూర్తయినప్పటికి స్థానిక పోలీస్‌స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ సీఐ హోదాలో ఎస్‌హెచ్‌వో నియామకం గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. జిల్లా కేంద్రానికి పోలీస్ యంత్రాంగం నుంచి డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్సై ఇలా నలుగురు అధికారులు ఇక్కడే ఉన్నారు. జిల్లా కేంద్రం అయినప్పటికి ఉమ్మడి జిల్లాల్లోని మిగతా పట్టణాలతో పోల్చుకుంటే పెద్దపల్లి పోలీస్ కార్యాలయాల సంఖ్య తక్కువేనని చెప్పుకోవచ్చు. ట్రాఫిక్ ఠాణాను మాత్రం డీసీపీ కార్యాలయ పరిసరాలలోనే ఏర్పాటుచేశారు. పెద్దపల్లి పట్టణానికి రూరల్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కోసం 25 ఏళ్ల క్రితమే ప్రభుత్వం రాఘవాపూర్‌కు రూరల్ ఠాణాను మంజూరు చేసింది. అప్పట్లో నక్సలైట్ల కార్యకలాపాలు ముమ్మరంగా ఉండడంతో బసంత్‌నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యమే బసంత్‌నగర్‌లో రాఘవాపూర్ ఠాణాను కొనసాగించారు. నాలుగైదు ఏళ్ల క్రితమే రాఘవాపూర్ పేరు మార్చేసి బసంత్‌నగర్‌గా కొనసాగిస్తున్నారు.



పెద్దపల్లి పోలీస్‌స్టేషన్

సీఐ ఠాణా ఏర్పాటైతే...

రూరల్ పోలీస్ సర్కిల్ ఏర్పాటుతో ప్రస్తుతం పెద్దపల్లి సీఐ పరిధిలోని మండల పోలీస్‌స్టేషన్‌లకు రూరల్ సీఐ ప్రాతినిధ్యం వహిస్తారు. పెద్దపల్లి పట్టణానికి సీఐ ఎస్‌హెచ్‌ఓగా నియమిస్తూ ముగ్గురు లేదా నలుగురు ఎస్సైలకు పోస్టింగ్‌లిస్తారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలను విభజించి ఆయా ఎస్సైలకు సీఐ ఎస్‌హెచ్‌ఓగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతారు. సీఐ ఠాణాకు ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు అప్పగించడం ద్వారా పెద్దపల్లికి ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఉండే అవకాశం ఏర్పడుతుంది. దీంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సమస్యను వేగవంతంగా పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

ప్రతి జిల్లాకు మహిళా పోలీస్‌స్టేషన్ ఎక్కడ..?

ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రతి జిల్లా కేంద్రానికి మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని జిల్లాల ప్రకటన సమయంలో స్పష్టం చేసింది. ఇప్పటివరకు రూరల్ సర్కిల్ కార్యాలయమే దిక్కులేదు. దీంతో మహిళా పోలీస్ ఠాణా వచ్చేది కూడా అనుమానమేనంటున్నారు. ఉమ్మడి జిల్లాలో గడిచిన నాలుగేళ్ల కాలంలో ఆరు రూరల్ సర్కి ల్ కార్యాలయాలు ఏర్పాటు కాగా, జమ్మికుంట, వేములవాడ, హుజురా బాద్‌లతో సమానంగా జనాభా కలిగిన పట్టణం పెద్దపల్లి. అయినప్పటికి ఇక్కడి ఠాణా మాత్రం అప్‌గ్రేడ్ కావడం లేదు. పైగా పోలీస్ ఠాణాలు అప్‌గ్రేడ్ అయిన పట్టణాలు కేవలం నగర పంచాయతీలు మాత్రమే. పెద్దపల్లి మున్సిపాలిటీతోపాటు జిల్లా కేంద్రంగా హోదా పొందింది.



ఎలిగేడులోని ఐకేపీ కార్యాలయానికి వెళ్లే దారి బురదమయంగా మారి నడవడానికి నరకప్రాయంగా మారింది. అలాగే గృహాలకు, చర్చికి వెళ్లేందుకు నిత్యం క్రిస్టియన్లు ఈ దారి గుండానే వెళ్తుంటారు. రోడ్డు బాగు చేసి ఇబ్బందులు తీర్చాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

న్యూస్ బాక్స్

క్రీడలు పట్టుదలను పెంచుతాయి

కాల్వశ్రీరాంపూర్: క్రీడలు గెలుపు సాధించాలనే పట్టుదలను పెంచుతాయని ఎంపీపీ సారయ్యగౌడ్ అన్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలైన క్రీడాకారులకు ఎంపీపీ సారయ్యగౌడ్, జెడ్పీటీసీ లంక సదయ్య బహుమతులు అందించారు. ఎంపీటీసీ మొండయ్య, సర్పంచ్ రవీందర్‌గౌడ్, ఎంఈవో కుమారస్వామి, హెచ్ఎం పద్మ, పీఈటీలు రాజు, జావీద్, కుమార్ పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం

జూలపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాలల మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ పోటీలను సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, ఎంఈవో గంగాధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉదయ్‌కుమార్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు పాటకుల మహేశ్, పీఈటీలు కొమురయ్య, శ్రీనివాస్, లావణ్య, శ్రీవాణి, నాగరాజు పాల్గొన్నారు.

వృద్ధుల కోసం అనాథ ఆశ్రమం నిర్మించాలి

పెద్దపల్లి: పెద్దపల్లిలో ప్రభుత్వం అనాథ వృద్ధుల కోసం ఆశ్రమం నిర్మించాలని టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 65ఏళ్ల పైబడ్డ వృద్ధులంతా తమ పిల్లలచే నిరాధారణకు గురవుతున్నారని, వారందరి కోసం ప్రభుత్వమే అనాథ ఆశ్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే వృద్ధాప్యం పైబడిన వారందరికీ బీపీ, షుగర్, మందు గోలీలు ఉచితంగా అందించాలన్నారు.

హరితహారం పనుల పరిశీలన

ఎలిగేడు: సుల్తాన్‌పూర్, ధూళికట్ట, ముప్పిరితోట గ్రామాల్లో జరుగుతున్న హరితహారం పనులను ఇన్‌చార్జి ఎంపీడీవో వేణుగోపాల్‌రావు మంగళవారం పరిశీలించారు. ఇప్పటివరకు నాటిన మొక్కల వివరాలు, వాటి సంరక్షణ తీరును పరిశీలించి, గ్రామాల్లో మొక్కలు నాటేందుకు తవ్వుతున్న గుంతల తీరుపై తీరా తీశారు.

రైతు సమస్యలపై బీజేపీ ఆందోళన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సాదాబైనామాలు, ఆన్‌లైన్ సవరింపుల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్న పనులు జరగడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె సదానందం అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందుకు బీజేపీ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. కార్యాలయ ఆవరణలోకి చొచ్చుకొచ్చేందుకు యత్నించిన నాయకులను గేటువద్దే పోలీసులు అడ్డుకున్నారు. మండలంలో 7వేలకు పైగా సాదాబైనామా దరఖాస్తులు అందగా వెయ్యి దరఖాస్తులు కూడా పరిష్కారానికి నోచలేదన్నారు. 1బీ రిజిష్టర్‌లో ఉన్న రీతిన ఆన్‌లైన్‌లో పేర్లు సవరించాలని రైతులు ఆఫీసు చుట్టు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. బ్యాంకులో రుణాలు పొందేందుకు వెళ్లిన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

తహసీల్ ఆఫీసులో జరిగే అవకతవకలను నియంత్రించి రైతుల ఇబ్బందులను దూరం చేయాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సిలువేరు ఓదెలు, ఎర్రోళ్ల శ్రీకాంత్, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాస్, అక్కెపల్లి క్రాంతి, స్వామి, తాళ్ల లక్ష్మయ్య, నర్సింగం, చంద్రయ్య, బడ్డేశ్, సతీష్, పుట్ట రవి, శ్రీనివాసరెడ్డి, రమేశ్, కిరణ్, అనిల్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మూత్రశాలలు నిర్మించాలి

గర్రెపల్లి బస్టాండ్ వద్ద మూత్రశాలలు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.



మహిళల పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. కస్తూరిబా, ఆదర్శ పాఠశాల, గురుకుల, జ్యోతిబాపూలే పాఠశాలలకు తల్లిదండ్రులు వస్తుంటారు. గర్రెపల్లి బస్టాండ్ వద్ద మూత్రశాలలు నిర్మించి ఇబ్బందులు దూరం చేయాలి.

- కవ్వంపల్లి తిరుపతి, భూపతిపూర్

విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

ధర్మారం: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మారం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట ధర్నా చేసిన అనంతరం తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పత్తిపాక సింగిల్‌విండో చైర్మన్ తాడ్వాయి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు బండవరం సుమన్, గుజ్జుల రాజనరేందర్‌రెడ్డి, వెణుగోపాల్‌రెడ్డి, తీగుళ్ల సతీష్‌రెడ్డి, బత్తుల కుమారస్వామి, తిరుపతిగౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

నవోదయలో ముగిసిన క్లస్టర్ క్రీడలు


నవోదయలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

చొప్పదండి: జవహర్ నవోదయ విద్యాలయంలో జరుగుతున్న తెలంగాణస్థాయి క్లస్టర్ క్రీడోత్సవాలు మంగళవారం ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, చెస్, యోగా తదితర అంశాల్లో జరిగిన క్రీడల్లో తొమ్మిది నవోదయ విద్యాలయాలకు చెందిన 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 169 మంది విద్యార్థులు ఈనెల 26 నుంచి మూడు రోజులపాటు గుంటూరు, నిజామాబాద్, హవేరిలో జరిగే రీజనల్ మీట్‌కు హాజరుకానున్నారు. గుంటూరులో జరిగే కబడ్డి పోటీలకు 54 మంది, నిజామాబాద్‌లో జరిగే ఖోఖో పోటీలకు 66 మంది, కర్ణాటకలోని హవేరిలో జరిగే యోగా, చెస్ పోటీలకు 48 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.

రసాభాసగా గంగపుత్రుల సభ


సభలో ఆందోళన చేస్తున్న గంగపుత్రులు


రాస్తారోకో చేస్తున్న గంగపుత్రులు

- జీవో6ను రద్దు చేయాలని రాస్తారోకో
- చేప పిల్లల పెంపకంపై అవగాహన సదస్సులో ఘటన
- మత్స్యకార సంఘం అధ్యక్షుడు పోలు లక్ష్మణ్‌కు పరాభవం

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లాకేంద్రంలోని రెడ్డి సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన చేపపిల్లల పెంపకంపై అవగాహన సదస్సు గందరగోళంగా మారింది. 600 మంది మత్స్యకారులు సదస్సుకు హాజరయ్యారు. ముఖ్యఅతిథులు చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ శరత్ రాకకుముందే నిరసనలు మొదలయ్యాయి. మత్స్యకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోలు లక్ష్మణ్ రాగానే.. ఆందోళన మరింత పెరిగింది. మత్స్యకారసంఘాల్లో ముదిరాజ్‌లను చేర్చుకుని, గంగపుత్రులకు అన్యాయం చేస్తున్నారని, ఇందుకోసం తీసుకవచ్చిన జీవో 6ను రద్దు చేయాలని, ముదిరాజ్‌లను మత్స్యకార సంఘంలో చేర్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న లక్ష్మణ్ సభ నుంచి వెళ్లిపోవాలని గంగపుత్రులు ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న సీఐ ప్రకాష్ తన సిబ్బందితో గంగపుత్రులను శాంతింపజేసేందుకు ప్రయత్నించినా వారు వినిపించుకోలేదు. ఆర్డీఓ నరేందర్ వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. గంగపుత్రులు ర్యాలీగా వెళ్లి కరీంనగర్–జగిత్యాల రోడ్డుపై బైఠాయించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సీఐ హెడ్‌క్వార్టర్ నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించడంతో గంగపుత్రులు రాస్తారోకో విరమించారు. పోలు లక్ష్మణ్ సమావేశం నుంచి బయటకు వస్తేనే.. తాము లోపలికి వస్తామని ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. ఈ విషయాన్ని లక్ష్మణ్‌కు డీఎస్పీ, సీఐ వివరించి సభ నుండి బయటకు పంపించారు. అనంతరం ఆర్డీవో చేపల పంపిణికి సంబంధించిన బ్రోచర్‌ను విడుదలు చేశారు. గంగపుత్రుల ఆందోళనతో ఈశ్వర్ గైర్హాజరుకాగా.. కలెక్టర్ శరత్ సభ ముగిసే సమయానికి చేరుకున్నారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్కంఠగా క్యారమ్స్ పోటీలు


క్యారమ్స్ ఆడుతున్న క్రీడాకారులు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ పీటీఎస్‌లో తెలంగాణ సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ చాంపియన్‌షిప్–2017 పోటీలు రెండోరోజు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. జ్యోతిక రిక్రియేషన్ క్లబ్‌లో రెండో రోజు మెన్స్ సింగిల్స్ రెండవ రౌండ్, మూడవ రౌండ్, మెన్స్ డబుల్స్ మొదటి రౌండ్, వెటరన్ సింగిల్స్ మొదటి రౌండ్ పోటీలు జరిగాయి.

మెన్స్ సింగిల్స్ రెండో రౌండ్ విజేతలు..

శంకర్‌పై ముత్తు, సుజీత్‌పై అనిల్, శశిధర్‌పై కళ్యాణ్, రహీంపై ఉదయ్‌కుమార్, వేణుగోపాల్‌పై మహేష్, గాంధీపై బి.శ్రీనివాస్, అబ్దుల్‌పై ఎస్.కే.మహ్మద్, మనోజ్(వరంగల్)పై మనోజ్(యైటింక్లయిన్‌కాలనీ), అనూప్‌కుమార్‌పై మల్లేష్, విజయ్‌పై వినోద్‌కుమార్, సాయికుమార్‌పై రజనీకాంత్, ముజీబ్‌పై జయప్రసాద్, రమేష్‌పై నరేష్, రియాజ్‌పై అంజి గెలిచారు.

మెన్స్ సింగిల్స్ మూడో రౌండ్..

విజయరావుపై రమేష్, అంజిపై రాజశేఖర్, సురేష్‌పై రాము, రంజాన్‌పై అహ్మద్, విక్టర్‌జార్జీపై నవీన్, ఆరిఫ్‌పై శేఖర్, సంతోష్‌కుమార్‌పై జయకుమార్, సృజన్‌పై మురళీకృష్ణ, కృష్ణయ్యపై విజయ్, రమేష్‌పై సూర్యప్రకాష్, సూరజ్‌పై ఉదయ్‌కుమార్, వెంకటస్వామిపై మల్లేష్, మహేష్‌పై జమీర్ అహ్మద్, శ్రీనివాసరెడ్డిపై మహేష్‌కుమార్, రాహుల్‌పై ముజఫర్, మనోజ్‌పై జాన్సన్, రజనీకాంత్‌పై నాయర్, లలిత్‌స్వామిపై నరేష్, మహబూబ్‌ఖాన్‌పై మోహిజొద్దీన్, వినోద్‌కుమార్‌పై శ్రీనివాస్, జయప్రసాద్‌పై ఎస్.కే. మహ్మద్, రమేష్‌పై కృష్ణ గెలుపొందారు.

మెన్స్ డబుల్స్ మొదటి రౌండ్ విజేతలు..

రాజశేఖర్, శ్యాంలపై శ్యాం, రఫీక్, సాజిద్‌లు, అయిలయ్యపై జాఫర్, వసీంలు, శంకర్, సురేష్‌లపై నాయర్, రాములు, జాన్సన్, సలీంలపై నవీన్, స్వామి, జయన్, సాయిలపై జాఫర్, వసీంలు గెలుపొందారు.

వెటరన్ మొదటి రౌండ్ విజేతలు..

విష్ణుదేవరావుపై సత్యనారాయణ, షఫీయుద్దీన్‌పై స్వామి, హేమంత్‌కుమార్‌పై శ్రీనివాస్‌లు గెలుపొందినట్లు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు.

పండుగలకు పటిష్ట బందోబస్తు


కరీంనగర్ రేంజ్ డీఐజీ రవివర్మ
- పోలీస్ అధికారులతో సమావేశం


మాట్లాడుతున్న డీఐజీ రవివర్మ

కరీంనగర్‌క్రైం: గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కరీంనగర్ రేంజ్ డీఐజీ సి.రవివర్మ పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని దివంగత ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో కరీంనగర్, రామగుండం కమిషనర్లు, జగిత్యాల, సిరిసిల్ల జిల్లా పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. డీఐజీ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద పటిష్ట, బారికేడ్లు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని, ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు శాంతికమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. వివిధ మతాల ప్రార్థనాస్థలాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రిలోపే ముగిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్లర్లు సృష్టిస్తారనే అనుమానం ఉన్న వ్యక్తులు, రౌడీషీటర్లను బైండోవర్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటులో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఆధ్యాత్మిక, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రోత్సవాలు, బక్రీద్ వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో కరీంనగర్, రామగుండం కమిషనర్లు విబీ కమలాసన్‌రెడ్డి, విక్రమ్‌జిత్ దుగ్గల్, జగిత్యాల, సిరిసిల్ల ఎస్పీలు అనంతశర్మ, విశ్వజిత్‌కంపాటి, పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు విజయేందర్‌రెడ్డి, జాన్‌వెస్లీ, ఏఎస్పీ సింధూశర్మ, ఏసీపీలు వి.తిరుపతి, జె.రామారావు, అశోక్‌కుమార్, ఎం.రవీందర్‌రెడ్డి, చిన్నయ్య, డీఎస్పీలు మల్లారెడ్డి, చంద్రశేఖర్ అవధాని, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ఐటీఐ ప్రవేశాలకు గడువు 28

శాతవాహనయూనివర్సిటీ : ఐటీఐ రెండో విడత ప్రవేశాలకు ఈనెల 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.సత్తయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి, శిక్షణ శాఖ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో మొదటివిడత ప్రవేశాల తర్వాత మిగిలిపోయిన ఖాళీలకు రెండోవిడత ఆన్‌లైన్ ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు కళాశాలలో నమోదు చేసుకునేందుకు 23వరకు గడువు పొడగిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు



మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎసీంలకు చేరింది.



నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

పర్యవేక్షణలోనూ 'ఆదర్శం'.. • మోడల్ స్కూళ్లలో నిరంతర నిఘా..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడు స్కూళ్లలో సీసీ కెమెరాలు

సర్కార్ బడికి కార్పొరేట్ హంగులు



నిఘా నీడలో బడి



వీర్నపల్లి మోడల్ స్కూల్ భవనం

సర్కారు బడికి కార్పొరేట్ హంగులు దరి చేరాయి. ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించే మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం నిరంతరం నిఘాను ఏర్పాటు చేసింది. ఫలితంగా పర్యవేక్షణ.. భద్రత.. రేయింబవళ్లు మూడో కన్ను నిఘా ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏడు మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూర్పులకు శ్రీకారం చుట్టినట్లు అయింది. మోడల్ స్కూళ్లలో నిఘా నేత్రంపై కథనం..



స్కూల్‌లోని సీసీ కెమెరాల దృశ్యాలు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం నామాపూర్, బోయినపల్లి, ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌లో ఆదర్శ పాఠశాలలను 2013 జూన్ 23న ఏర్పాటు చేశారు. ఒక్కో స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు 'ఏ', 'బీ' సెక్షన్లతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన సాగిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో 500 నుంచి 700 మంది విద్యార్థులున్నారు. వీరిపై నిరంతరం నిఘా ఉంచేందుకు ఆరు నెలల క్రితం ఒక్కో పాఠశాలలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందు కోసం రూ.50 వేలు వెచ్చించారు. ఉపాధ్యాయుల కదలికలు, పిల్లల ప్రవర్తన, విద్యాబోధనను నిరంతరం పర్యవేక్షించేందుకు అవకాశం ఏర్పడింది. నిఘా నీడలో పిల్లలు ఎంతో క్రమశిక్షణలో ఉండేందుకు వీలు కలిగింది. సీసీ కెమెరాలతో తరగతి గదితో పాటు స్కూల్ ఆవరణపైనా నిఘా ఉంటుంది. పక్షం రోజుల పాటు సీసీ కెమెరా ఫుటేజీ అందుబాటులో ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని చూసేందుకు అవకాశం ఉంది.

జిల్లాలోని మోడల్ స్కూళ్ల భవనాలను రూ. 4 కోట్లు, హాస్టల్ భవనాన్ని రూ.1.40 కోట్లతో నిర్మించారు. భవనాల్లో మౌలిక వసతులు కల్పించారు. సీసీ కెమెరాలతో మోడల్ స్కూళ్లలో కార్పొరేట్ హంగులు కనిపిస్తున్నాయి.

నెరవేరుతున్న సదాశయం

ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుంది. ఇప్పటికిప్పుడు ఎన్ని బడిబాటలు పెట్టినా.. సమాజంలో సర్కారు బడిపై అదే బలమైన ముద్ర ఉంది. మోడల్ స్కూళ్లను ప్రారంభించడంతో పేద, మధ్యతరగతి వర్గాల్లో మళ్లీ సర్కారు చదువులపై క్రేజ్ పెరిగింది. మోడల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం బోధన ఉండడంతో ఆసక్తి పెరిగింది. ఈ విధానంతో సర్కారు సదాశయం నేరవేరుతోంది. మోడల్ స్కూళ్ల రాకతో పల్లెల్లోని సర్కారు బడిలో పిల్లలు కరువయ్యారు. అటు హాస్టల్ వసతి.. ఇటు అందమైన భవనం.. ఆంగ్ల మాధ్యమంలో బోధన... మెరుగైన ఫలితాలు రావడంతో మోడల్ స్కూళ్లపై ఆసక్తి పెరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరం నిఘాతో తల్లిదండ్రుల్లోనూ ఓ నమ్మకం కలుగుతోంది

అన్నింటా రాణిస్తున్నాం



మాది ఎల్లారెడ్డిపేట మండలం పదిర. నేను ఆరో తరగతి నుంచి వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో చదువుతున్నాను. మా నాన్న గీత కార్మికుడు. చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నాం. సీసీ కెమెరాలు రావడంతో క్రమశిక్షణ పెరిగింది.

– కోన అశ్రిత, పదిర

అల్లరి తగ్గింది



వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో విద్యాబోధన బాగుంది. మా నాన్న బీడీ కంపెనీ టేకేదార్. అమ్మ గృహిణి. సీసీ కెమెరాల ఏర్పాటుతో తరగతిగదిలో అల్లరి తగ్గింది. నేను ఏడో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నా. మంచి వాతావరణం ఉంది.

– వి.భానుప్రసాద్, గొల్లపల్లి

బహుముఖ ప్రయోజనాలు



మోడల్ స్కూల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుతో బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. నిరంతర పర్యవేక్షణకు అవకాశం ఏర్పడింది. తరగతి గదితో పాటు, స్కూల్ ఆవరణపై నిఘా ఉంటుంది. పిల్లల చదువులపైనా ఓ కన్నేసి ఉంచినట్లు అవుతుంది.

– ఎం.నారాయణగౌడ్, ప్రిన్సిపాల్



జ్యోతినగర్(రామగుండం): కరీంనగర్‌కు చెందిన రాజయ్య ఓ లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బెంగళూర్‌కు లోడ్‌తో లారీ తీసుకెళ్లాడు. అక్కడికి చేరుకునే లోపే ఇంటివద్ద తన తండ్రి మరణించాడని ఫోన్ వచ్చింది. కంగారు పడిన ఆయన ట్రాన్స్‌పోర్టు ఓనర్‌కు ఫోన్ చేసి తన తండ్రి చనిపోయాడని, వెనక్కి తిరిగి వస్తానని తెలిపాడు. లారీలోడ్ బెంగళూర్‌లో దింపి తిరిగి కరీంనగర్‌కు తీసుకువచ్చాకే విధుల్లోంచి దిగాలని యజమాని హుకూం జారీ చేశాడు. దిక్కు తోచని పరిస్థితుల్లో నాలుగు రోజుల తరువాత తన తండ్రి శవాన్ని చివరిచూపు చూసుకున్నాడు రాజయ్య.

ఇది ఒక్క రాజయ్య పరిస్థితే కాదు ప్రతి లారీ డ్రైవర్, క్లీనర్ నిత్యం అనుభవిస్తున్న వ్యథ. లారీనే వీరి ప్రపంచం. ఒక్కసారి స్టీరింగ్ పడితే కుటుంబం , ఇంటికష్టాలను మరిచి సరుకులను సురక్షితంగా గమ్యానికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్ల జీవనంపై ప్రత్యేక కథనం..

బతుక

లారీల్లోనే సగం జీవితం • ఆపద వస్తే ఆదుకునే వారు కరువు • పొట్టకూటికో

సుదూర ప్రయాణం

సామగ్రి, సరుకులు తీసుకెళ్లే లారీలు, వ్యాన్లు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటాయి. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి సరుకులు తీసుకెళ్తుంటాయి. బొగ్గు, కూరగాయలు, కోళ్లు, ఇతర సామాన్లు రవాణా చేస్తుంటాయి. వీటిని ఆయా ప్రాంతాలకు చేరవేయడంలో డ్రైవర్లు, క్లీనర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరికి ప్రాంతాలను బట్టి నెలసరి వేతనం డ్రైవర్‌కు 12000, క్లీనర్‌కు 6నుంచి 9 వేల వరకు ఇస్తుంటారు. వీరు నిత్యం 300 నుంచి 400 కిలోమీటర్ల సుదూర ప్రయాణం చేస్తుంటారు. ఒక్కోసమయంలో అత్యవసర సరుకులు ఉంటే 24గంటల్లోనే సరుకులు అక్కడ దిగుమతి చేయాల్సి ఉంటుంది. సరుకులను బట్టి అత్యధికంగా చంద్రాపూర్, పూణే, మహారాష్ట్ర, తమిళనాడు, బెంగళూరు, బెంగాల్, కోల్‌కతాకు రవాణా చేస్తుంటారు.

పక్షం రోజులకు ఇంటివ

లారీడ్రైవర్లు, క్లీనర్లకు పక్షం రోజుల
డ్యూటీకి వెళ్లేప్పుడు భార్యపిల్లలు,
వెళ్తుంటారు. ఇంటినుంచి డ్యూటీకి
వంతపు చిరునవ్వుతో బయల్దేరుతా
పట్టగానే ఇంటిని మరిచిపోతారు.
తల్లిదండ్రులు ఎలా ఉన్నారో, భార్య
ఇబ్బందులకు గురి అవుతుందో అ
లారీల్లో లోడ్ చేసిన లక్షల విలువైన
చేర్చేవరకు తమ ఏకాగ్రతను కోల్పో
వాతనే ఇంటికి బయల్దేరి వెళ్తారు.
డ్రైవర్లు, క్లీనర్లు పక్షం రోజుల తరువ
కుంటారు.



కడసారి చూపులకు

దూర ప్రాంతాల
కళ్లే డ్రైవర్లు పక్ష
ఇంటికి వెళ్లరు.
ఏం జరిగినా
ఉండరు. తమ
అనారోగానికి గ
బంధువులు, స్నే
ప్రమాదం సంభ
వారు ఎవరైనా
చూపులకు కూడ
కులు లైన్‌బండ్ల
సారి లారీ ఎక్కి
గానీ ఇంటికి చే
జీవితం వారింద







బతుకు చిత్రం

కు చక్ర



ం కుటుంబాలకు దూరం • దుర్భర జీవనంలో లారీడ్రైవర్లు, క్లీనర్లు

ముఖం

డ్యూటీ ఉంటుంది. వీరు
తల్లిదండ్రులను పలకరించి
వెళ్లేప్పుడు ముఖంలో బల
రు. డ్యూటీఎక్కి స్టీరింగ్
ల్లలు ఏం చేస్తున్నారో,
్య సరుకులు లేక ఎలాంటి
వి ఏవి ఆలోచించరు.
సామగ్రిని గమ్యస్థానానికి
రు. లోడ్ దించిన తరు
ైన్‌బండ్లు నడిపే లారీ
ాత ఇంటికి చేరు

హోటల్ తిండే దిక్కు

సరుకులు తీసుకెళ్లే లారీ డ్రైవర్లు ఎక్కువగా హోటల్‌లోనే భోజనం చేస్తారు. సరుకులు గమ్యస్థానానికి చేర్చాలనే ఆత్రుతతో వీరు సమయానికి భోజనం చేయరు. ఎక్కడో ఒక్క చోట ఆగి భోజనం చేయడం వల్ల ఉప్పులేని కూరలు, కల్తీ నూనెలతో వండే వంటకాలను తిని ఆనారోగ్య భారిన పడుతున్నారు. మరికొంత మంది దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు హోటల్లో భోజనం చేసే వీలు లేక సరుకులు వెంట తీసుకెళ్తారు. ఎక్కడో ఒకచోట లారీలను పక్కకు నిలుపుకుని వంట చేసుకుని కడుపు నింపుకుంటారు.

అడుగడుగునా ఇబ్బందులే

దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు అడుగడుగునా ఇబ్బందులు, వ్యయ ప్రయాసాలు ఎదురవుతాయి. ఆర్టీఏ, పోలీసుల నుంచి నిరంతరం ఇబ్బందులు ఎదురవుతాయి. వాహనాలు తనిఖీ చేసే ఆర్టీఏ, పోలీసుల అధికారులు వీరిని వేధింపులకు గురి చేస్తారు. ముక్కుముఖం తెలియని ప్రాంతంలో అధికారులు లారీలను నిలిపివేస్తారు. బండి ధృవపత్రాలు, పర్మిట్, ఓవర్‌లోడు, చివరికి యూనిఫాం సాకుతో ఎంతోకొంత గుంజడానికి యత్నిస్తారు.ఇవ్వకుంటే కేసులు రాస్తారు. లేకుంటే లారీలను స్టేషన్లకు, కార్యాలయాలకు తరలించి రోజుల తరబడి అక్కడే నిలిపివేస్తారు. దిక్కుతోచనిస్థితిలో లారీ డ్రైవర్లు వేరే ప్రాంతంలో ఉన్న ఓనర్లుకు సమాచారం అందించి సొమ్ము తీసుకొచ్చే వరకు నిద్రాహారాలు మాని వేచి చూస్తారు.జేబులో చిల్లిగవ్వ లేక, రోడ్లపై జాగారం చేస్తుంటారు. అటవీ ప్రాంతాల్లో అయితే వీరి కష్టాలు వర్ణణాతీతంగా ఉంటాయి. రాత్రి సమయంలో అక్కడ లారీ చెడిపోతే బిక్కుబిక్కున కాలం వెల్లదీస్తుంటారు లారీ డ్రైవర్లు.

లారీనే మాకు అన్నీ..



ఇంటి నుంచి బయటకు వెళితే లారీనే మాకు అన్నీ. వాన వచ్చినా, ఎండ కొట్టినా మాకు సర్వస్వం మా వద్ద ఉన్న లారీనే. అన్నం వండుకోవడం, కూర చేసుకోవడం సరదాగా అందరం కలిసి ఒక చోట భుజించడం మాకు దినచర్యలో ఓ భాగం. మాకు ఆపదలు వస్తే పట్టించుకునే వారు తక్కువ శాతం మంది ఉంటున్నారు.

– రాజు, క్లీనర్, దేవాపూర్


పదిహేను రోజుల పాటు ప్రయాణం



ఇంటి నుంచి వాహనంపై డ్యూటీకి వస్తే పది రోజులకు పైగా బయటనే ఉంటాము. వాహనంలోనే గ్యాస్‌స్టవ్, వంట పాత్రలు అన్ని వెంట తీసుకు పోతాం. భోజనం సమయంకు గంట ముందు వసతి ఉన్న వద్ద వాహనం నిలిపి డ్రైవర్, హెల్ప్రర్లము కలిసి వంట చేసుకుంటాం. హోటళ్లలో తింటే మాకు వచ్చే సగం ఆదాయం అటే పోతుంది.

– హమీద్, క్లీనర్, ఉత్తరప్రదేశ్

ప్రభుత్వం ఆదుకోవాలి



వాహనాలపై పని చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రమాదం జరిగితే మమ్మల్ని సరిగ్గా పట్టించుకోరు. మేము రోడ్డుపై నిబంధనల ప్రకారం వెళ్లినా చిన్న వాహనాల వారు వచ్చి లారీలనుఏ ఢీకొంటే పెద్ద వాహనం కాబట్టి మాపైనే కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణం అంటే మాకు ప్రాణ సంకటంగా మారింది.

– బాలకృష్ణ, డ్రైవర్, మందమర్రి

లాంగ్ జర్నీతో కుటుంబాలకు దూరం



లాంగ్ జర్నీతో కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నాము. భారీ యంత్రాలను తీసుకెళ్లాలంటే మేము ఇంటిని, ఇల్లాలును మరిచి లారీపైనే దృష్టి పెట్టి క్షేమంగా, సురక్షితంగా గమ్యానికి చేరుస్తాము. ఇంటి కష్టాలను మేము పట్టించుకోవడంలేదని భాధగా ఉంది. జీవించాలంటే కష్టపాలి కదా అనే విధంగా బతుకు వెళ్లదీస్తున్నాము.

– బాలకృష్ణన్, డ్రైవర్, తమిళనాడు

దూరం

కు సరుకులు తీసు
రోజులకు గానీ
ంతో ఇంటి వద్ద
ందుబాటులో
భార్యాపిల్లలు
రైనా, దగ్గరి
ిహితులకు
వించినా, దగ్గరి
మరణించినా కడ
ా నోచుకోని బతు
డ్రైవర్లవి. ఒక్క
తే పక్షం రోజులకు
ని దుర్భవ
.

పండుగరోజు విధులే..

ఒక ప్రాంతం నుంచి మరొక రాష్ట్రానికి వెళ్లే కోళ్ల వాహనాలు, ఇతర వస్తువులు రవాణా చేసే డ్రైవర్లు పండుగ రోజుల్లో బిజీగా గడుపుతారు. పండుగ రోజు ఇంటి వద్ద ఉంటామంటే వారికి కుదరదు. యజమానులు సైతం దీనికి అంగీకరించరు. పండుగ రోజులను బేస్ చేసుకుని చేసే వ్యాపారస్తులకు తప్పని సరిగా గడువు లోపు సరుకులు అందించాల్సి ఉంటుంది. దీంతో ఏ పండుగ వచ్చినా డ్రైవర్లు, క్లీనర్లు విధుల్లో ఉండాల్సిన పరిస్థితే. పండుగ రోజు భార్యపిల్లలు, తల్లిదండ్రులతో సంతోషంగా పడపలేని దుస్థితి. వారితో కలిసి పండుగ భోజనం చేయలేని పరిస్థితి.

చచ్చినా దిక్కులేదు..

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా లారీ ప్రమాదాలు జరుగుతుంటాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఎక్కడో మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదంలో మరణిస్తాడు. అతడిని కనీసం తాకడానికి కూడా అక్కడ దిక్కుండరు. శవాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి ఎవరూ ఉండరు. వారి భార్యా పిల్లలకు చేయూతనివ్వడానికి యజమానులు ముందుకు రారు. దీంతో లారీ ప్రమాదంలో మృతి చెందిన చాలా మంది డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

సరదాగా నేర్చుకున్నదే.. జీవితమై..

సరదాకోసం నేర్చుకున్న డ్రైవింగ్ జీవితం అయ్యిందని పలువురు లారీ డ్రైవర్లు అంటున్నారు. లారీ డ్రైవింగ్ ఇప్పుడు జీవితం అయ్యిందని, వేరే పని చేయలేక పోతున్నామని అంటున్నారు. గంటల తరబడి లారీ నడిపితే వెన్ను ముక నొప్పి వస్తుందని, జ్వరాల బారిన పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.50 ఏళ్లు పైబడితే నిల్చోవడానికి కూడా ఓపిక లేకుండా పోతుందని, తమ ముందు తరాల వారు ఈ వృత్తి లోకి రావద్దని కోరుతున్నారు.



పర్యావరణ పరిరక్షణే సింగరేణి ధ్యేయం

ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి



తిలక్‌నగర్‌లో కాల్వలో ఉన్న చెత్తను తొలగిస్తున్న ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని(రామగుండం): పర్యావరణ పరిరక్షణే సింగరేణి ధ్యేయమని ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. రామగుండం ఏరియా–1లో స్వచ్ఛభారత్ పక్వాడా పురస్కరించుకుని మంగళవారం జీడీకే–11వ గని, సెక్టార్–2 తిలక్‌నగర్, విఠల్‌నగర్‌కాలనీలను శుభ్రం చేశారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. ముందుగా ఆర్‌సీవోఏ క్లబ్ నుంచి ప్రధానచౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు శకుంతలతో కలిసి స్వచ్ఛభారత్ పక్వాడా ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాని మోదీ పిలుపుమేరకు.. సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు స్వచ్ఛపక్వాడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తనకు వచ్చిన హరితమిత్ర అవార్డును ఆర్జీ–1 ఉద్యోగులందరికీ అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ఊరు, జిల్లా, రాష్ట్రం తద్వారా దేశం పరిశుభ్రంగా మారుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం త్యాగరాజు, జీడీకే–1వ గని, 5వ గని, 11వ గని గ్రూప్‌ల ఏజెంట్లు సాంబయ్య, మనోహర్‌రావు, మేడిపెల్లి ప్రాజెక్టు ఆఫీసర్ నరేందర్, సీఎంఓఏఐ ఆర్జీ–1 అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు, ఐఈడీ ఏజీఎం ప్రసాదరావు, సివిల్ డీజీఎం నవీన్, పర్సనల్ మేనేజర్ మంచాల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఎస్ఈ అంబటి శ్రీనివాస్, ఫారెస్ట్ ఆఫీసర్ డేవిడ్ అభిలాష్, నాయకులు ప్రవీణ్, యాదగిరి సత్తయ్య, ఖయ్యూం, షబ్బీర్‌అహ్మద్, ఎస్టేట్ అధికారి హరినాథ్, సివిల్ ఈఈ వసంత్‌కుమార్, సీనియర్ పీఓ గంగాధర్, గనుల సంక్షేమాధికారులు కందగడ్డ శ్రీనివాస్, యోగేష్, మండల శ్రీనివాస్, సారంగపాణి, మున్సిపాలిటీ ఎస్ఎల్ఆర్ఎం వాలంటరీ మహిళా సభ్యులు సునీత, సుజాత, కనకతార, సింగరేణి సేవా సమితి సభ్యులు, అన్ని గనుల ఉన్నతాధికారులు, అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల రక్షణకే చట్టాల కుదింపు

- కనీస వేతనం రూ.18,000
- అందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సింగిల్ కోడ్
- కేంద్ర కనీస వేతనాల అమలు బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్



వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్(రామగుండం): అసంఘటిత రంగంలోని కార్మికుల హక్కుల రక్షణకే కేంద్ర ప్రభుత్వం చట్టాల కుదింపు చేపట్టనున్నట్లు కేంద్ర కనీస వేతనాల అమలు బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ అన్నారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం మిలీనియం హాలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించడానికే రూ.21వేల జీతం ఉన్న వారిని కూడీ ఈఎస్ఐ పరిధిలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. కనీస వేతనాల అమలు, పనిస్థలాల్లో రక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. కార్మికులకు రూ.18వేల కనీస వేతనం అందించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పీఎఫ్ సింగిల్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు భట్టాచార్యలు పాల్గొన్నారు.

గోవర్ధన్‌కు కార్మిక సంఘాల వినతి

రామగుండం ఎరువుల కర్మాగార కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు, చట్టబద్ధ హక్కులు కల్పించడంలేదని రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోవర్ధన్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ కార్యదర్శి రవీందర్, శంకరయ్య, రాములు, సంజీవ్, సలీమ్, శ్రీను, లింగయ్య, రమేష్ కోరారు.

షూస్, మాస్కులు అందించాలి

ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులందరికీ స్వచ్ఛభారత్ నిధుల నుంచి షూస్, గ్లౌజ్, మాస్కులు అందించాలని గోవర్ధన్ సూచించారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రంలోని మిలీనియం హాలులో కార్మిక సంఘాల నాయకులు, కాంట్రాక్టు కార్మికులు, ఎన్టీపీసీ అధికారులు, కార్మికశాఖ అధికారులతో సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించేలా ముందుకు సాగాలని ఆదేశించారు. హాజరు పట్టికలో పేర్లు నమోదు చేయడం లేదని, మూడునెలల బోనస్ చెల్లించడం లేదని, ఉత్పత్తి లాభాల్లో రూ.వెయ్యి బహుమతి, అలవెన్సులు ఇవ్వడం లేదని కాంట్రాక్టు కార్మికులు ఆయనకు విన్నవించారు. కేంద్ర కార్మికశాఖ అధికారి ఆర్ఎల్.సాహా, ఎన్టీపీసీ అధికారులు కలెమూర్తి, దేవదాసు, యూపీఎల్ అధికారి అతుల్‌రాయ్, బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు కల్లోల భట్టాచార్య, బూర్ల లక్ష్మీనారాయణ, క్యాతం వెంకటరమణ పాల్గొన్నారు.

జీడీకే–2ఏ గనిపై స్వచ్ఛభారత్

గోదావరిఖని(రామగుండం): స్వచ్ఛభారత్ పక్వాడాలో భాగంగా మంగళవారం జీడీకే–2ఏ గనిపై అధికారులు ముళ్లపొదలు తొలగించి పండ్లమొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రూప్ ఏజెంట్ సాంబయ్య, మేనేజర్ మల్లేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ నిర్మాణంలో భాగంగా కార్మికులందరూ పరిశుభ్రత పాటించాలన్నారు. అధికారులు, కార్మికులు గని ఆవరణలో పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధికారులు లక్ష్మణ్‌రావు, వినాయక్, రవీంద్రకుమార్, డి.వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, నాయకులు దాసరి మొగిళి, మేజిక్ హరి, సత్యనారాయణ, రావుల లక్ష్మయ్య, శ్యాంసన్, జూపాక రాజయ్య, సర్వేయర్ సురేష్, సంతోష్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం

- ఆర్జీ–2 జీఎం విజయబాబు



ర్యాలీలో పాల్గొన్న జీఎం విజయబాబు, అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలనే పూజించాలని ఆర్జీ–2 జీఎం విజయబాబు ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక మట్టి విగ్రహాల తయారీ ప్రాంతం నుంచి తెలంగాణా చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి విగ్రహాలను నెలకొల్పేందుకు ప్రజలంతా ముందుకు రావాలన్నారు. ఈప్రాంతవాసుల కోసం కోల్‌కత్తా నుంచి 10మంది కళాకారులను రప్పించి మట్టి విగ్రహాల తయారీ సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈవిషయంలో ప్రతిఒక్కరు సహరించి కోల్‌బెల్ట్ ప్రాంతంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రవీందర్, డీజీఎం పర్సనల్ ఎన్వీరావు, సివిల్ డీజీఎం రామక్రిష్ణ, పీఎం అరవింద్, డీవైపీఎం రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్‌మెంట్ అధికారి రాజారెడ్డి, ఎస్ఎస్ఓ జానకిరాం, యూనియన్ నాయకులు ఐలి శ్రీనివాస్, దశరథంగౌడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రేడ్స్‌మెన్ సమస్యలు పరిష్కరిస్తాం

ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి శేషయ్య



మాట్లాడుతున్న శేషయ్య

గోదావరిఖని(రామగుండం): ఏఐటీయూసీ గెలిచిన వెంటనే ట్రేడ్స్‌మెన్, ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి డి.శేషయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు వేల్పుల నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక టీటీసీలో శిక్షణ పొందుతున్న ట్రేడ్స్‌మెన్లు, ఈపీ ఆపరేటర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆరోగ్యరీత్యా అన్‌ఫిట్ అయిన ట్రేడ్స్‌మెన్లు, ఈపీ ఆపరేటర్లకు స్యూటబుల్ జాబ్ ఇవ్వకుండా మొత్తం జీతం తగ్గించి జనరల్ మజ్దూర్లుగా ఇస్తున్నారని, మైనింగ్ సిబ్బంది ఓవర్‌మెన్, మైనింగ్ సర్దార్లకు జనరల్ మజ్దూర్లుగా డీ ప్రమోట్ చేస్తున్నారని పేర్కొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకెఎస్ వైఫల్యంతో ఎంతో నష్టపోతున్నారని, తాము గెలిచిన వెంటనే అందరికీ స్యూటబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని తెలిపారు. పదోన్నతుల విషయంలో చాలా అన్యాయం జరుగుతుందని, ఇన్సెంటివ్ దెబ్బతింటుందని, వీటన్నింటిని సరిదిద్దుతామని హామీ ఇచ్చారు.

హక్కుల సాధనలో గుర్తింపు యూనియన్ విఫలం

- హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు దశరథంగౌడ్




గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న దశరథంగౌడ్

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో గుర్తింపు యూనియన్ పూర్తిగా విఫలమైందని హెచ్ఎంఎస్ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు దశరథంగౌడ్ ఆరోపించారు. మంగళవారం ఓసీపీ–3 కృషిభవన్‌లో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. గుర్తింపు యూనియన్‌గా ఉన్న ఐదేళ్లకాలంలో స్ట్రక్చర్ సమావేశాలకు నోచుకోక అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వారసత్వ ఉద్యోగాల కోసం సమ్మె చేసి కార్మికుల పక్షాన నిలబడితే తమపైకక్ష్య పెంచుకుని బదిలీలు చేయించారని ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతునొక్కే ప్రయత్నంలో సింగరేణి యాజమాన్యం ఉండగా.. దీనికి టీబీజీకేఎస్ వంతపాడుతోందన్నారు. హెచ్ఎంఎస్ నాయకుల బదిలీలను యాజమాన్యం బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక క్షేత్రంలో యాజమాన్యం పక్షాన నిలుస్తున్న టీబీజీకేఎస్‌కు ఓటమి తప్పదని హెచ్చరించారు. నాయకులు వీరస్వామి, రామయ్య, మామిడి తిరుపతి, కొమ్ము మధునయ్య, గోపాల్‌రెడ్డి, పినకాసి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

పర్సనల్, సంక్షేమ అధికారులతో సమీక్ష

రామగిరి(సెంటినరీకాలనీ): సింగరేణి సంస్థ ఆర్జీ–2, 3 డివిజన్‌లోని సంక్షేమ, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మంగళవారం జీఎం సీఎస్ఆర్ ముజాహిద్ సెంటినరీకాలనీలోని జీఎం కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్జీ–3 జీఎం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల్లో ఎక్కువశాతం మంది నిరక్షరాసులే ఉన్నారని, వారి సమస్యలను అర్థం చేసుకుని తగిన పరిష్కారం చేపట్టాలని సూచించారు. ముజాహిద్(జీఎం సీఎస్ఆర్) మాట్లాడుతూ పర్సనల్, సంక్షేమ అధికారులు చట్టసంబంధమైన టెర్మినల్ బెనిఫిట్స్ విధులతోపాటు ఇతర విధులు నిర్వహిస్తున్నారని, మరింత శ్రద్ధతో నిర్వహించి కార్మికులకు ఇబ్బందులు కలుగకండా చూడాలన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు ఎన్వీ.రావు, శ్రీనివాస్, రమేష్, విలాస్ శ్రీనివాస్‌పోద్దార్, అరవింద్, రాజేంద్రప్రసాద్, లక్ష్మినారాయణ, మారుతి, రవీందర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



వెండితెర



జయ జానకి నాయక
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

నేనే రాజు నేనే మంత్రి
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

మట్టి విగ్రహాలే పూజిద్దాం..



పెద్దపల్లిరూరల్: కాలుష్యాన్ని పంచే గణపతి విగ్రహాలను ప్రతిష్టించొద్దని, ప్రకృతి సహజసిద్ధగా ఉండే మట్టితో తయారు చేసిన గణపతులనే పూజించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి కోరారు. పెద్దపల్లి మండలం రంగంపల్లి గ్రామంలోని పల్లవి పాఠశాలలో విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు.

సర్వీస్ రూల్ ఘనత పీఆర్‌టీయూదే



సభ్యత్వాన్ని అందజేస్తున్న శ్రీకాంత్‌రావు

సుల్తానాబాద్: ఏకీకృత సర్వీస్ రూల్‌ను సాధించిన ఘనత పీఆర్‌టీయూదేనని టీఎస్‌పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌రావు అన్నారు. మండలంలోని గట్టెపల్లితో పాటు పలు ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పేద, మధ్యతరగతి, ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిందేనని ప్రభుత్వ మూసివేస్తున్నారని తగదన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రమోషన్ల వ్యవస్థను ప్రకటించడంతో పాటు బదీలీలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లచ్చన్న, ఉపాధ్యాక్షుడు రఘునందన్, మండల అధ్యక్షుడు మిట్టపల్లి యుగేందర్, కార్యదర్శి శరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల హక్కు.. ధర్నా చౌక్

పెద్దపల్లి: దశాబ్ధాలుగా ఉద్యమాలకు, పోరాటాలకు చిరునామాగా నిలిచిన హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌ను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను కాంగ్రెస్‌పార్టీ తిప్పికొడుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల కొమురయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. ధర్నా చౌక్ తెలంగాణ ప్రజల హక్కు అని, దానిని కాపాడుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ ఉద్యమాలను చేపడుతుందని పేర్కొన్నారు. నాయకులు కుంభం సంతోశ్, మంథని నర్సింగ్, కడార్ల శ్రీనివాస్, టాంక్ జైదేవ్, కనుకుంట్ల సదానందం, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లపై అధికారుల ఆగ్రహం

కాల్వశ్రీరాంపూర్: ఉపాధి పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పీడీ ప్రేమ్‌కుమార్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో మంగళవారం ఎంపీడీవో సురేశ్ అధ్యక్షతన నిర్వహించిన ఈజీఎస్ 9వ సోషల్ ఆడిట్ ఫీల్ట్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పనుల నమోదులో అవకతవకలకు పాల్పడినట్లు వివరించారు. వీరి నుంచి రూ.28,444 రికవరీకి ఆదేశించారు. అలాగే పని ప్రదేశాల్లోనే హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతీకూలీకి వంద రోజులు పని కల్పించాలన్న లక్ష్యం విస్మరించొద్దని, ఫీల్డ్ అసిస్టెంట్ల తప్పిదాలతో కూలీలు నష్టపోతారన్న విసయం మరిచిపోవద్దన్నారు. ఎంపీపీ సారయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికి పనికలిపించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఈజీఎస్ ద్వారా అందరికి ఉపాధి లభించేందుకు అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏపీడీ కృష్ణ, క్వాలిటీ కంట్రోల్ ఏజెంట్ సత్యనారాయణ, జెడ్పీటీసీ లంక సదయ్య, ఎస్పీఎం రజిత, ఏపీవో మంజుల, ఏపీఎం పద్మ, డీఆర్‌పీలు, సోషల్ ఆడిటర్లు పాల్గొన్నారు.



ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

టీకా కార్యక్రమాన్ని అడ్డుకోవద్దు

- డీఐవో డాక్టర్ కృప

సుల్తానాబాద్: రుబెల్లా వాక్సిన్‌ను అడ్డుకోవద్దని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కృప అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో పిల్లలకు రుబెల్లా వాక్సిన్ చేసేందుకు వెళ్లిన వైద్య సిబ్బందిని పాఠశాల ఉపాధ్యాయులు వేయకుండా అడ్డుకున్నారు. దీంతో సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించారు. సమాచారాన్ని అందుకున్న డీఐవో డాక్టర్ కృప పాధ్యాయులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వేసుకోవడంతో విద్యార్థులకు జరిగే ప్రయోజనాలు వివరించడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అంగీకరించడంతో రుబెల్లా వాక్సిన్ కొనసాగింది. గట్టెపల్లి, పూసాల, కొదురుపాక, నారాయణపూర్, తొగర్రాయి గ్రామాల్లోని పాఠశాలల్లో వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఎస్‌దానీ, వైద్యులు కిరణ్‌కుమార్, శ్రీరామ్, పీహెచ్ఎన్ సరస్వతీ, సూపర్‌వైజర్‌లు జవహర్, శశికళ , శారద, ఏఎన్ఎంలు శోభారాణి, కవితాగౌడ్, శారద, సరస్వతి, రమాదేవి, శశికళ, ఉపాధ్యాయులు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్‌కు హాజరైన కృప

వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ వేయించాలి

పెద్దపల్లిరూరల్: ప్రాణాంతకమైన వ్యాధులు దరి చేరకుండా ఉండేందుకు మీజిల్‌రుబెల్లా వ్యాక్సిన్‌ను 15ఏళ్ల లోపు పిల్లలకు వేయించాలని పెద్దపల్లి వైస్‌ఎంపీపీ దాసరి చంద్రారెడ్డి కోరారు. కాసులపల్లిలో వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాగినేడు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

జూలపల్లి: ఆదర్శలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు తాను స్థాపించిన 'నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం అందిస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. పెద్దాపూర్ ఆదర్శ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం పెట్టని విధంగా విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. బహుశ త్వరలో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తుందని అప్పటివరకు వారి భోజనానికి ఖర్చులు తానే పెడతానన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ కల్లెపెల్లి అంజయ్య, ఎస్సెమ్సీ చైర్మన్ కాట రవీందర్ గౌడ్, ప్రిన్సిపాల్ మురళీధర్‌స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

పెద్దపల్లిఅర్బన్: నేటి సమాజం కోసం విద్యార్థులు సేవాగుణంతో పాటుపడాలని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ కైండ్‌నెస్‌ను ప్రారంభించిన ఆయన అనంతరం మాట్లాడారు. విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకుని సమాజహితానికి పని చేయాలన్నారు. వాల్ ఆఫ్ కైండ్‌నెస్ ద్వారా వచ్చిన వస్తువుల్ని పదిహేను రోజులకు ఒకసారి అనాధ శరణాలయాలకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజు, ఆధ్యాపక బృందం నీతారెడ్డి, అశోక్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.



వాల్ ఆఫ్ కైండ్‌నెస్ ప్రారంభిస్తున్న ప్రశాంత్

Zone Guide

రేపు గడపగడపకు సీపీఐ

ఓదెల: ఓదెల మండలంలో ఈనెల 24న గురువారం నుంచి సీపీఐ గడపగడప కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్లపల్లి లక్ష్మణ్ తెలిపారు. ఓదెల మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడెకరాల భూమి, డబుల్‌బెడ్ రూం అంటూ ప్రజలను పక్కదారి పట్టించి అధికారంలోకి వచ్చాడని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న టీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు ఇంటింటా సీపీఐ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి నారాయణ హాజరవుతారన్నారు. సమావేశంలో పల్లె గట్టయ్య, ఇందుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయకుల పంపిణీ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద బుధవారం మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకట్‌నారాయణ, నిర్వాహకులు తుమ్మ రాజ్‌కుమార్, వైకుంఠం తెలిపారు. ఇంటింటా మట్టివిగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు

సుల్తానాబాద్: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్, ఎంఈవో నర్సింగం, పీఈటీలు శంకర్‌గౌడ్, రమేశ్, రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్లు పుట్టిన తేదీ సర్టిఫికెట్లను జతచేసి పంపాలని కోరారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా నవీన్

కాల్వశ్రీరాంపూర్: పీఆర్‌టీయూ కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షుడిగా కడారి నవీన్, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మోత్కూరి నారాయణ ఆధ్వర్యంలో మండల శాఖ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. అసోసియేట్ అధ్యక్షుడిగా కృష్ణమూర్తి, మండల కార్యదర్శిగా కుమార్, మహిళా కార్యవర్గ సభ్యురాలిగా మమత, స్వర్ణ, రజిత, సునీత, ప్రవీణ ఎన్నికయ్యారని తెలిపారు.



నవీన్

పీఆర్టీయూ అధ్యక్షుడిగా మహేశ్వర్

ఓదెల: ఓదెల మండల పీఆర్టీయూ అధ్యక్షుడిగా మహేశ్వర్‌ను ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా లక్ష్మణస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంజనాదేవి, పీఆర్టీయూ కార్యదర్శిగా శ్రీనివాసచారిలను నియమించినట్లు పీఆర్టీయూ బాధ్యులు శరత్, లచ్చన్నలు ప్రకటించారు.

పత్తి రైతుకు పరిహారం చెల్లించాలి

ఓదెల: మండలంలోని గూడెం, జీలకుంట గ్రామాల్లో నకిలీ విత్తనాలతో నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు రూ. 50వేల చొప్పున పరిహారం ఇవ్వాలని బీజేపీ నాయకులు తాళ్లపల్లి వెంకటేశంగౌడ్ డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లోని పత్తి చేన్లను మంగళవారం సందర్శించి దెబ్బతిన్న పత్తి చేనును పరిశీలించారు. పత్తి విత్తనాలు వేసిన మూడు నెలల తర్వాత ఎదుగుదల నిలిచిపోయి, చెట్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. సుమారు వంద ఎకరాలలో పత్తి పంట వాడిపోతుందన్నారు. ఒక్కో ఎకరానికి రూ. 15వేల నుంచి 30వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయామని రైతులు పుప్పాల రాజయ్య, కట్కూరి రాజిరెడ్డి, గోపాల్, రాజేందర్, సదయ్య, ప్రభాకర్, రాయమల్లు, వెంకన్న తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులందరికి పరిహారం ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.



పత్తి చేనులో బీజేపీ నాయకులు

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచప్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావ' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహా పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాశ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మా' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?



IBPS RRB Special
Quantitative Aptitude

a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$ ***Ans: d***

7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$ th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days. ***Ans: c***

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal. ***Ans: d***

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$ ***Ans: a***

12. 2B, 4R, 5G, 1Y
$P(\text{B or Y}) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, **?=1045**, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045 ***Ans: a***


16. 3, 5, 8, 12, 17, **? = 23**, 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. 1 ⇒ 1^3, 8 ⇒ 2^3, 27 ⇒ 3^3, 64 ⇒ 4^3, ? = 5^3 ⇒ 125
216 ⇒ 6^3, 343 ⇒ 7^3
∴ ? = 5^3 = 125 ***Ans: c***

18. 4, 6, 12, **?=30**, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30 ***Ans: d***

19. 18, 21, 16, **23**, 12, 25, ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?


ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి





ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

జీవనశైలిని తెలిపేదే జానపదం

- ఘనంగా అంతర్జాతీయ జానపద దినోత్సవం
- ర్యాలీని ప్రారంభించిన ఇన్‌చార్జి కలెక్టర్



పెద్దపల్లిఅర్బన్: జానపద కళలను ప్రోత్సహించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన జెండాఊపి ప్రారంభించారు. ప్రపంచంలో ప్రతి సమూహం ప్రత్యేక సంస్కృతి, విభిన్న ఆచారాలను కలిగి ఉంటాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కళలను ప్రోత్సహిస్తున్నదని, జానపద కళాకారులకు తెలంగాణ రాష్ట్రం పెట్టింది పేరని తెలిపారు. ప్రజల్లో మూఢనమ్మకాలు, దురాచారాలను నిర్మూలన చేయటంలో కళాకారులు ప్రదర్శనల ద్వారా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణలో జానపద జాతర–2017 సందర్భంగా ఈనెల 27న జానపద వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సాంస్కృతిక కళా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కోలాటం, ఒగ్గుడోలు, ఆటాపాట కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి కీర్తి రాజవీరు, సహాయ పౌరసంబంధాల శాఖ అధికారి వి. శ్రీధర్, కలెక్టరేట్ సిబ్బంది, పలు మండలాల నుంచి వచ్చిన కళాకారుల బృందాలు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లిఅర్బన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో భర్తీ కాకుండా మిగిలిన సీట్లకు దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా కన్వీనర్ ఎ. నర్సింహచారి తెలిపారు. ఈనెల 28లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు అప్‌లోడ్ చేయాలని సూచించారు. మొదటి విడత రెండో రౌండ్‌లో సీట్లు పొందిన వారు బుధవారంలోగా రిపోర్టు చేయాలన్నారు.

ఇంటర్వ్యూలు..: స్థానిక ఐటీఐలో ఈనెల 24న హైదరాబాద్ రెడ్డి ల్యాబ్ వారు అప్రెంటిషిప్ శిక్షణ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్, కన్వీనర్ నర్సింహచారి తెలిపారు. ఐటీఐ పూర్తిచేసిన ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, మోటారు వెహికల్ మెకానిక్, వెలడ్ర్, టర్నర్, మిషనిస్టు, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ ట్రేడ్‌ల అభ్యర్థులు తమ ఆన్‌లైన్ అప్రెంటిషిప్ నంబరు, ఒరిజినల్ సర్టిఫికెట్స్, బయోడాటా ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

- ఇంటి యజమానుల పేర్లపై మొక్కలు నాటాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రజత్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

పెద్దపల్లిఅర్బన్: మూడోవిడత హరితహారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ రజత్‌కుమార్ అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లతో మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హరితహారంలో ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఇళ్ల ఎదుట నాటే మొక్కలను ఇంటి యజమాని పేరున పెట్టాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులు మొక్కలు సంరక్షించేలా చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి, ట్రీగార్డు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు శాఖలవారీగా ఇచ్చిన లక్ష్యాలు గుర్తు చేసుకొని పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీఎఫ్‌వో కృష్ణమాచారి, ఇన్‌చార్జి డీఆర్‌డీవో ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.





రామగుండం: రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలోని ఎన్‌జీకే కాలనీలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టలేదు. మురుగునీరు రైల్వే గేటు వద్ద నీరు నిలిచిపోతుంది.అధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9010201669







రికార్డు కళోత్సవం

గోదావరిఖని(రామగుండం): ప్రపంచ జానపద కళల దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖని ఆర్‌కే గార్డెన్స్‌లో వందమంది కళాకారులు వంద నిమిషాల పాటు ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమాన్ని సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సరస్వతీ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్, గాజుల రమేష్, కళాజ్యోతి, శ్రీరామదూత, దుర్గమయూరి, శ్రీరామ జాగృతి, లక్ష్మీగణపతి, సిద్ధి వినాయక అశోక్ కళా బృందాలు చేసిన బతుకమ్మ, చిరుతల ప్రదర్శన, జడ కోలాటం, నృత్య ప్రదర్శనలు అలరించాయి.

న్యూస్ బాక్స్

అనాథాశ్రమానికి బియ్యం అందజేత

గోదావరిఖని: స్థానిక విద్యానగర్‌లోని ఆదరణ నిస్సహాయ అనాథ పిల్లల ఆశ్రమానికి చైతన్య మానవ వేదిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొప్పుల శంకర్ 25 కిలోల బియ్యాన్ని మంగళవారం అందజేశారు. వేదిక సభ్యులు, హైకోర్టు న్యాయవాది కడారి సురేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతి సురేష్‌కుమార్, బర్ల రమేష్‌బాబు, కొప్పుల నరేష్‌కుమార్, మెండె నాగరాజు, శ్రీధర్, కన్నాల రాజేష్, సందుపట్ల సంపత్, ఆకుల శశికుమార్, రవికుమార్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్లు పంపిణీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ అర్శనపల్లి మల్లేశ్వరీ సమక్షంలో ఏఎన్‌ఎంలు వ్యాక్సిన్లు వేశారు. తట్టు వ్యాధి నివారణకు 15ఏళ్ల లోపు చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్లను వేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు సరోజన, ఉమామహేశ్వరీ, ఆశ వర్కర్ పెద్దపల్లి మంజుల, హెచ్‌ఎం.సతీశ్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

గోదావరిఖని: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చుల కోసం లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ తన నివాసంలో అందజేశారు. తొమ్మిది మంది లబ్ధిదారులకు రూ.2.58 లక్షల చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, కార్పొరేటర్లు వడ్లూరి రవి, ఎస్.రత్నాకర్, తిరుపతి, బక్కి కిషన్, మంచికట్ల భిక్షపతి, అజీం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడి కుటుంబానికి టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి మంగళవారం రూ. 3వేలు ఆర్థిక సాయం అందించారు. ఎంపీటీసీ గంటా వెంకటరమణారెడ్డి, నాయకులు మేకల మారుతి, రాజు, వంశీ ఉన్నారు.

గణేశ్ మండపాలకు విద్యుత్ అనుమతి తప్పనిసరి

ట్రాన్స్‌కో ఏడీఈ కె.వెంకటేశ్వర్లు

గోదావరిఖని: గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని రామగుండం కార్పొరేషన్, రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలలోని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగ్గా విద్యుత్ అనుమతి తీసుకోవాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ కె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారంగా విద్యుత్ వినియోగిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాగే విద్యుత్ దుర్వినియోగం అవుతుందని తెలిపారు. కిలో వాట్‌కు రూ.1,400, కిలో వాట్ నుండి 1.5 కిలో వాట్ వరకు రూ.2,085, 1.5 కిలో వాట్ నుండి 2 కిలో వాట్ వరకు రూ.2,745, 2 కిలో వాట్‌పైన రూ.2,745 కలిపి ప్రతి కిలో వాట్‌కు రూ.1,400 చెల్లించాలని సూచించారు.మండపాల వద్ద విద్యుత్ సాంకేతిక సమస్యలుంటే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.

అల్లూర్‌లో పోలీసుల కార్డెన్‌సెర్చ్

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్లూరుగ్రామంలో పోలీసులు మంగళవారం కార్డెన్‌అండ్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాన్ని చుట్టిముట్టి అనుమానితులు ఇళ్లను తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సీఐ దేవారెడ్డి, ఎస్‌ఐలు కరింబేగ్, నాగేశ్వర్‌రావు, భాస్కర్‌రావు, కమాన్‌పూర్ ఎస్‌ఐ మధుసూధన్‌తో పాటు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

ఓసీపీ- 3 కార్మికుల కోసం బస్సు నడిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఓసీపీ–3 ప్రాజెక్టు సైటాఫీస్ యైటింక్లయిన్‌కాలనీ సమీపంలోకి మారినందున కార్మికుల కోసం ప్రత్యేక బస్సు నడిపించాలని కోరుతూ టీబీజీకేఎస్ నాయకులు మంగళవారం ఆర్టీసీ చైర్మెన్ సోమారపు సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు కొంగర రవీందర్, ఆకుల రాజయ్య, సదయ్య, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, నూనె సదానందం, బుద్దార్థి బాపు ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

లోకల్ వాయిస్

అధ్వానంగా రోడ్లు



రామగుండం: పట్టణంలో ఇప్పటికే శిథిలావస్థకు చేరిన రహదారుల కాగా ఇటీవల మిషన్ భగీరథ పైపులైన్ నిమిత్తం భారీ కందకం తవ్వడంతో మట్టి రోడ్డుపై నిలిచిపోయింది. ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రహదారులను శుభ్రం చేయించాలి.

– మద్ది అన్వేష్‌రెడ్డి, రామగుండం

రహదారి పునరుద్ధరించాలి



రామగుండం: ఇటీవల ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి పట్టణానికి మిషన్ భగీరథ పైపులైన్లు వేశారు. పలుచోట్ల ప్రధాన రహదారిని పైపులైన్ల నిమిత్తం కట్ చేసినప్పటికీ మళ్లీ మెటల్‌తో పునరుద్ధరించకపోవడంతో వర్షానికి మట్టి కుంగిపోయిన గుంతలుగా ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యాయి. అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి.

– పొనుగంటి సత్యనారాయణ



వెండితెర



నేనేరాజు నేనే మంత్రి
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

లై
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 9:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

గౌతమ్‌నంద
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

మట్టి విగ్రహాలు నెలకొల్పాలి

ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని:రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పి పర్యావరణాన్ని కాపాడాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ కోరారు. తన నివాసంలో నవ తెలంగాణ పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యం లో రూపొందించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగు రంగు వినాయకులను నిమజ్జనం చేయడంతో పవిత్రమైన గోదావరి తీర ప్రాంతం జల కాలుష్యం అవుతుందన్నారు. మట్టితో తయారు చేసిన వి గ్రహాలను పూజించడంతో మళ్లీ నీటిలో కలిసిపోయి ఎలాంటి హాని కలుగదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ఉన్న విగ్రహాలు నీటిలో కరుగక అలాగే ఉండిపోయి నీటి కాలుష్యాన్ని పెంచి, ప్రజలు అనారోగ్యాల పడే పరిస్థితి ఉంటుందని తెలిపారు. సమితి అధ్యక్షుడు కలిశెట్టి శ్రీనివాస్, టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, వడ్లూరి రవి, బక్కి కిషన్, తిరుపతిగౌడ్, మంచికట్ల భిక్షపతి, రత్నాకర్, మార్కం సతీష్, ఎండీ అజీజ్, నారాయణ, సమ్మయ్య, సలాకపురం శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సోమారపు, తదితరులు

కార్పొరేటర్ కుమారుడిపై కేసు

రామగుండం:రామగుండం పట్టణంలోని ఓ కార్పొరేటర్ కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై కట్ల రవీందర్ వివరాల మేరకు.. రామగుండంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాషాఅనే వ్యక్తి మద్యంతాడి కారు నపుడుతూ పట్టుపడ్డాడు. అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కారు ఓ కార్పొరేటర్ కుమారుడైన తోటవేణుదిగా గుర్తించారు.విషయం తెలిసిన వేణు సోమవారం అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పెట్రోలింగ్ ఏఎస్‌ఐ రాజిరెడ్డిపై తీవ్రస్థాయిలో దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలించాడు. ఈ మేరకు వేణుపై ఐపీసీ–353 కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేరాల నియంత్రణే కర్తవ్యం

పెద్దపల్లి డీసీపీ విజేందర్ రెడ్డి

జ్యోతినగర్: శాంతి భద్రతలను కాపాడుతూ, నేరాల నియంత్రణే కర్తవ్యంగా పోలీసులు విధులు నిర్వహించాలని పెద్దపల్లి డీసీపీ విజేందర్ రెడ్డి జిల్లా పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం మీటింగ్ హాలులో పెద్దపల్లి జిల్లా పోలీసు అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆయా పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులపై దృష్టి సారించాలన్నారు.నేర పరిశోధన అంశాలలో నూతన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పెద్దపల్లి ఏసీపీ సింధూశర్మ, రామగుండం సీఐ వాసుదేవరావు, పెద్దపల్లి సీఐ మహేష్, టూటౌన్ సీఐ దేవారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ విజేందర్‌రెడ్డి

Zone Guide

నూతన నియామకం



గోదావరిఖనిటౌన్:రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఆరెపల్లి ఉపేందర్‌ను నియమి స్తున్న డివిజన్ అధ్యక్షుడు రాజేశ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఉపేందర్‌కు ఈ పదవి రావడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గణేశ్ నవరాత్రులపై సమావేశం



గోదావరిఖని:రామగుండం నగరంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం ప్రశాం తంగా జరిగేలా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చి ంచడానికి బుధవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ డి.జాన్ శ్యాంసన్‌తెలిపారుసమావేశంలో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎంపీ బాల్క సుమన్, మేయర్ లక్ష్మీనారాయణ పాల్గొంటారని తెలిపారు.

నూతన కార్యవర్గం



గోదావరిఖని:రామగుండం టాటామేజిక్ ఓనర్స్, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా రేణికుంట రాజయ్య, గౌరవాధ్యక్షుడిగా సోమారపు అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మారెపెల్లి విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా మగ్గిడి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొమ్మక సదానందం, కోశాధికారిగా ఆవుల గట్టయ్య, జంపన్న, ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

గోదావరిఖనిటౌన్: జన సంఘ్ నాయకుడు పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాలను బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు మాతంగి రేణుక ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. బీజేపీ మహిళ మోర్చా కార్పొరేషన్ అధ్యక్షురాలు దాసరి భవాణి, ప్రధాన కార్యదర్శి మామిడి రాజేశ్, రామగుండం అసెంబ్లీ కన్వీనర్ వెంకటేశ్, నాయకులు సందీప్, కళాశాల ప్రిన్సిపల్ మాదవి, అధ్యాపకులు రాజిరెడ్డి, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామగుండం:పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ జూలపల్లి పర్శురాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. రామగుండం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మృతుడి కుటుంబానికి రూ.10 అందజేశారు. ఫొటోగ్రాఫర్స్ అధ్యక్షుడు సోమారపు అరుణ్‌కుమార్ 25 కేజీల బియ్యం, మహాలక్ష్మి కలర్‌ల్యాబ్ యజమాని క్వింటాలు బియ్యం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు బండారి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సామల శ్రీనివాస్, వినయ్‌సాగర్, ఎం.శంకర్, శంకర్, అర్శనపల్లి రాజు, నరేష్,రామస్వామి, శంకర్, స్వామి, నాగరాజు ఉన్నారు.

నిరంతరం తాగునీరు అందిస్తాం

యైటింక్లయిన్‌కాలనీ:రామగుండం కార్పొరేషన్‌లోని అన్ని ప్రాంతాలకు 24గంటల పాటు నీరందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక సంతోష్‌నగర్‌లోని ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంకు ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిరంతరం నీళ్లందించేందుకు రూ. 94కోట్ల నిధులు మంజూరైయ్యాన్నారు. మరో నాలుగునెలల్లో పూర్తిస్థాయిలో నీళ్లందించే ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, డెప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్లు రవినాయక్, కోంద్ర స్టాలిన్‌గౌడ్, మందల కిషన్‌రెడ్డితో పాటు కార్పొరేషన్ అధికారులు ఉన్నారు.

ఎక్సైజ్ అధికారులపై ఫిర్యాదు

గోదావరిఖని:రామగుండం ఎక్సైజ్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి పిలిచి తగిన మర్యాద ఇవ్వకపోవడం బాధాకరమనిపెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తననను ఆహ్వానించారని తెలిపారు. అయితే ఆ సమావేశ వేదికపై తాను కూర్చోవడానికి స్థానం కల్పించకపోవడంతోపాటు సందేశమివ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరినా నిరాకరించి అవమానించారన్నారు. దీనికి బాధ్యులైన ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇతర అధికారులపై ప్రోటోకాల్ ఉల్లంఘన కింద తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

అనాథ పిల్లలకు అన్నదానం

గోదావరిఖనిటౌన్: సామాజిక కార్యకర్త డాక్టర్ పెంట రాజేశ్ జన్మదిన సందర్భంగా స్థానిక జీఎం కాలనీలోని అమ్మపరివార్‌లో సేద తీరుతున్న పిల్లలకు అన్నదానం చేశారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి పెంట రాజేశ్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. సంస్థ అధ్యక్షుడు గడ్డం శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి జెట్టి రాము, జగన్, రాజేందర్, దేవరాజు, సతీశ్, విజయ్‌కిరణ్, అశోక్, శ్రీనివాస ఆశ్రమ నిర్వాహకుడు మంద నాగరాజు పాల్గొన్నారు.

ఐఎస్‌ఎల్ అవగాహన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వారిని గుర్తించి మంగళవారం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే పరిహారం, ప్రయోజనాలను వివరించారు. సెర్ఫ్ సిబ్బంది కమ్యూనిటీ కోఆర్డినేటర్ చెలుకలపల్లి భిక్షపతి, వీఓఏలు బొడ్డు సత్యవాణి, రాపెల్లి ఉష, ఎనగంటి అనురాధ ఉన్నారు.

క్వాలిటీ సర్కిల్ విజేతగా నిర్విరామ్‌చక్ర

బహుమతులు అందజేసిన జీఎం ఎంఎన్. ప్రసాద్



నిర్విరామచక్ర జట్టుకు బహుమతి అందజేస్తున్న జీఎం ప్రసాద్

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం 18వ ప్రాజెక్టు లెవల్ క్వాలిటీ సర్కిల్ సదస్సు విజేతగా నిర్విరామ్ చక్ర (ఎంజీఆర్), ద్వితీయ స్థానంలో దక్షత(ఆపరేషన్), తృతీయ స్థానంలో కెమ్‌స్టార్ (కెమిస్ట్రీ) కన్సోలేషన్‌గా ఇన్నోవేటివ్, విజన్, పవర్ జట్లు విజేతలుగా నిలిచాయి. టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం మిలీనియం హాలులో మంగళవారం జరిగిన 18వ ప్రాజెక్టు లెవల్ క్వాలిటీ సర్కిల్స్ రెండురోజుల సదస్సులో 24 జట్లు తమ విభాగాలకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశాయి. విజేతలకు జనరల్ మేనేజర్ ఎంఎన్.ప్రసాద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జీఎంలు రవీంద్ర, బాబ్జి, డాక్టర్ శశ్మితాడ్యాష్, జడ్జీలుగా పీఎస్ఎస్.హన్మంతరావు, నారాయణస్వామి వ్యవహరించారు.



కమాన్‌పూర్ మండలం పేరపల్లి నుంచి రొంపికుంట వెళ్లే దారిలో ఎల్లమ్మ గుడి సమీపంలో ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. అక్కడ బ్రిడ్జి ఏర్పాటు చేయగా సైడ్‌బర్మ్ నిర్మించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

అడుగడుగునా గుంతలే..

- ముత్తారం ప్రధాన రహదారి దుస్థితి ఇదీ
- జంకుతున్న వాహనచోదకులు
- అర్ధంతరంగా నిలిచిన రోడ్డు పనులు
- కనీస మరమ్మతులు కరువు

ముత్తారం: ముతారం మండల ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. అడుగడుగునా మోకాలు లోతు ఏర్పడిన గుంతలతో ఈరోడ్డుపై ప్రయాణం అంటేనే వాహన చోదకులు జంకుతున్నారు. రామగిరి మండలం నాగేపల్లి నుంచి మండలంలోని ఓడేడ్ వరకు సుమారు 20 కిల్లోమీటర్ల పొడవు కలిగిన ఈరోడ్డుపై ప్రయాణికులు గమ్యం చేరాలంటే గంటకుపైనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందంటే రోడ్డు ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం ఉండకపోవచ్చు. ఐదేళ్ల క్రితం మరమ్మతులు చేయించిన అధికారులు ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోగా, తట్టెడు మట్టి కూడా పోయించడం లేదు. మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు కాస్తా శిథిలావస్థకు చేరుకుంది. ఈ రహదారిపై వాహనచోదకులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారికి ఇరువైపుల పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతుంది.

అర్ధంతరంగా నిలిచిన రోడ్డు నిర్మాణం

నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రోడ్డును మండలంలోని కేశనపల్లి నుంచి నాగేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూ.17కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈమేరకు 2015 డిసెంబర్ 19న ఎమ్మెల్యే పుట్ట మధు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే నాగేపల్లి నుంచి బేగంపేట ప్రభుత్వ ఆస్పత్రి వరకు డబుల్‌రోడ్డు నిర్మాణం చేపట్టిన అధికారులు ఆ తర్వాత మిగిలిన రోడ్డు పనులను అర్ధంతరంగా నిలిపేశారు. దీంతో అధికారుల నిర్లక్ష్యానికి వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతోపాటు డబుల్‌రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా ముత్తారం ప్రధాన రహదారి

త్వరలోనే పనులు ప్రారంభం

వర్షాలు కురుస్తున్న కారణంగా కేశనపల్లి నుంచి నాగేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనుల పునఃప్రారంభానికి జాప్యం జరుగుతోంది. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాం. యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తాం.

– జయప్రకాశ్‌రావు, డీఈ, ఆర్అండ్‌బీ, మంథని

న్యూస్ బాక్స్

గుండారంలో 104 వైద్య సేవలు

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండలం గుండారం, గొలపల్లె గ్రామాల్లో మంగళవారం 104 వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, అస్తమ వ్యాధిగ్రస్తులకు మందులు అందించారు. పలువురికి వివిధ రకాల పరీక్షలు చేశారు. ఫార్మసిస్టు మధు, ల్యాబ్ టెక్నిషియన్ రాజేందర్ పాల్గొన్నారు.

ఐఎస్ఎల్ చెక్కుల పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, రాజాపూర్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న 22 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.12వేల చెక్కులను మంగళవారం గ్రామసర్పంచ్ ఆకుల గట్టయ్య మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదాఉలకు నెలరోజుల్లో బిల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ గాదె అనురాధ, కోఆప్షన్ సభ్యుడు రఫీక్, ఎంపీడీవో రాజు, ఏపీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శులు రవి, దర్శుల రత్నమాల, ఫీల్డ్ అసిస్టెంట్ ఎలువాక సతీశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

ముత్తారం: మండలంలోని మైదంబండ ప్రభుత్వ పాఠశాలను జెడ్పీటీసీ చొప్పరి సదానందం మంగళవారం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. మధ్యాహ్నభోజన పథకం అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యుత్ మీటర్ల బిగింపునకు 'పుట్ట' ట్రస్టు చేయూత

మంథని: మహాముత్తారం మండలంలో విద్యుత్ మీటర్లు లేని వారికి బిగించుకునేందుకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు తన వంతు చేయూత అందించింది. ఎస్సీ, ఎస్టీ కులాలకు కేంద్రం నుంచి సబ్సిడీ పోను రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. వారికి ఆ స్థోమత కూడా లేకపోవడంతో 800 కుటుంబాలకు విద్యుత్ మీటర్లు అమర్చేందుకు అవసరమైన రూ.1లక్ష ట్రస్టు నుంచి విద్యుత్ శాఖకు చెల్లించారు. ఈమేరకు మంగళవారం ఎమ్మెల్యే పుట్ట మధు చేతుల మీదుగా చెక్కును కాటారం ఏడీఏ సంపత్‌రావు అందించారు. కార్యక్రమంలో మంథని ఏడీఏ రాజేశ్వర్‌రావు, ట్రస్టు చైర్మన్ బిట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

కమాన్‌పూర్: ఒక్క ఎంఆర్ టీకా వేయిస్తే (మీజిల్స్, రూబెల్లా) రెండు ప్రాణాంతక వ్యాధులు రాకుండా దూరం చేస్తుందని ఎంఆర్ టీకా పర్యవేక్షకులు మోహిద్ అన్నారు. మండలంలోని గుండారంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంఆర్ టీకా కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న 15ఏళ్ల లోపు విద్యార్థులకు తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. టీకా వేసేముందు విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉన్నారా? లేరా? అని పరీక్షించిన తర్వాత టీకా వేయాలన్నారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి రజిని, పీహెచ్ఎన్ గ్రేసిమణి, యానస్, ఏఎన్ఎంలు బాల భారతి, ఇందిర, ఆశవర్కర్లు ఉన్నారు.



గుండారంలో ఎంఆర్ టీకా కేంద్రాన్ని పరిశీలిస్తున్న మోహిద్

ప్రతీ మొక్కను జియోట్యాగింగ్ చేయాలి

కమాన్‌పూర్: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేయాలని హరితహారం మండల ప్రత్యేక అధికారి రహమాన్ అన్నారు. మండలంలోని పేంచికల్‌పేట, నాగారం, కమాన్‌పూర్, పేరపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించి నాటిన మొక్కలను పరిశీలించారు. ప్రతి మొక్కను జీయెటాగింగ్ చేస్తేనే గుంతలు తవ్విన కూలీలకు డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. రహదారులకు ఇరువైపుల నాటిన ప్రతి మొక్కకు ముళ్లకంపతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో మరో లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏపీవో రమేశ్, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.



పేంచికల్‌పేటలో నాటిన మొక్కను పరిశీలిస్తున్న రహమాన్

లోకల్ వాయిస్

విద్యుత్ తీగలు సరి చేయాలి



కమాన్‌పూర్ మండలం గుండారంలలోని రాజేంద్రనగర్‌లో ఒకే స్తంభానికి 11కేవీ, గృహాలకు సంబంధించిన విద్యుత్ తీగలు ఉండడంతో నిత్యం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. గృహాల్లోని వస్తువులకు విద్యుత్ సరఫరా జరిగి కాలిపోతున్నాయి. ఎలాంటి ప్రమాదం జరుగకముందే నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ప్రమాదంగా ఉన్న విద్యుత్ తీగలు సరి చేయాలి.

- గనవేన రవి, గుండారం

సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి



కమాన్‌పూర్ గ్రామపంచాయితీ బాపూజీనగర్‌లో గాంధీ విగ్రహం నుంచి రాజాపూర్‌కు వెళ్లే రహదారిని సీసీ రోడ్డుగా ఏర్పాటు చేయాలి. చిన్నపాటి వర్షం పడితే రోడ్డు బురదగా నడవలేని దుస్థితి నెలకొంటుంది. పాలకులు, అధికారులు పరిశీలించి సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి.

- అవునూరి ఓదెలు, రాజాపూర్



వెండితెర



నేనేరాజు నేనే మంత్రి
శ్రీనివాస(ఫోన్–241688)
లై
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
గౌతమ్‌నంద
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

ట్రాఫిక్ జామ్..



మంథని: మంథని మండలం భట్టుపల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద బోల్తా పడిన సిమెంట్ ట్యాంకర్‌ను తొలగించే క్రమంలో మంథని-కాటారం ప్రధాన రహదారిలో మంగళవారం సుమారు 2గంటల పాటు ట్రాఫిక్ నిలిచింది. బోల్తాపడిన వాహనాన్ని క్రేన్ సాయంతో తొలగించడంతో రోడ్డుకు పూర్తిగా అడ్డు ఏర్పడింది. దీంతో మంథని, కాటారం వైపు నుంచి వచ్చిన వందలాది వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు చేరుకుని క్రమబద్ధీకరించారు.

ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనండి

- కాంగ్రెస్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టండి
- ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని: కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం కాలుష్య నియంత్రణ మండలి బుదవారం పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే ప్రజాభిప్రాయసేకరణలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు కోరారు. మంగళవారం మంథని గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులతో ఎమ్మెల్యే ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతానికి సమావేశమయ్యారు. ప్రజాభిప్రాయ సేకరణలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వచ్చిన నాయకత్వ అవార్డుపై రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రాజెక్టులను ఏవిధంగానైనా అడ్డుకోవాలనే కుట్ర జరుగుతుందన్నారు. పర్యావరణ అనుమతులు వస్తే ముఖ్యమంత్రి అనుకున్న సమయానికే ప్రాజెక్టు పూర్తి చేస్తారనే భయంతో ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ కుట్రలను తిప్పికొడుతూ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న, భూమిపై ఆధారపడ్డ వారంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మంథని, ముత్తారం, ఎంపీపీలు ఏగోళపు కమల, అత్తె చంద్రమౌళి, కమాన్‌పూర్, మల్హర్, మహాముత్తారం జెడ్పీటీసీలు మేకల తిరుపతి, శ్రీనివాస్, మందల రాజిరెడ్డి, మంథని, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆకుల కిరణ్, శ్రీనివాసరావు, మంథని సింగిల్‌విండో చైర్మన్ అనంతరెడ్డితోపాటు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

Zone Guide

నేడు మండల సర్వసభ్య సమావేశం

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, డివిజన్, అధికారులు హాజరుకావాలని కోరారు.

31లోగా దరఖాస్తు చేసుకోవాలి

ముత్తారం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నాల్గో విడత రుణమాఫీ డబ్బులు కావాల్సిన రైతులు ఈనెల 31లోగా సింగిల్‌విండో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి కోరారు. రుణమాఫీ వర్తించిన రైతులు మాత్రమే దరఖాస్తు చే ుకోవాలని సూచించారు. అలాగే సింగిల్‌విండోలో రూ. 5600లకే తైవాన్ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

28, 29ల్లో మండలస్థాయి క్రీడాపోటీలు

కమాన్‌పూర్: ఈనెల 28, 29 తేదీల్లో మండల స్థాయి అండర్–14, అండర్–16 బాలబాలికలకు జెడ్పీ పాఠశాలలో క్రీడపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో పల్లెపాటి సంపత్‌రావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. 28న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, 29న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు పీడీ సత్యనారాయణరెడ్డి వద్ద పేరు నమోదు చేయించుకోవాలని కోరారు.

కళాకారులుగా గుర్తించాలి

కమాన్‌పూర్: బ్యాండ్ వృత్తిదారులను ప్రభుత్వం కళాకారులుగా గుర్తించాలని మండలకేంద్రంలో బ్యాండ్ వృత్తిదారులు మంగళవారం బ్యాండ్‌మేళాతో కళాప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ రాజమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ అనేక తరాలుగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు బ్యాండ్ వృత్తిని నమ్ముకుని వేలాదిమంది జీవిస్తున్నారని ఏడాదిలో 90రోజుల పని లభించక ఇతర పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పులిపాక బొంద్యాలు, రాజయ్య, రామయ్య, స్వామి, కృష్ణ, లక్ష్మన్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ముత్తారం: మండలంలోని ముత్తారం, అడవిశ్రీరాపూర్‌లకు చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎంపీపీ అత్తె చంద్రమౌళి మంగళవారం పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముత్తారానికి చెందిన పెండ్యాల సమ్మకు రూ.23వేలు, నూనె లక్ష్మికి రూ.5వేలు, అడవిశ్రీరాంపూర్‌కు చెందిన పోతురెడ్డి రాధమ్మకు రూ.16వేలు, సల్పాల ఓదెలుకు రూ.15వేలు దామ గోపికి రూ.10వేల చొప్పున మంజూరు కాగా వీరికి ఎంపీపీ చెక్కులను అందించారు. పీఏసీఎస్ డైరెక్టర్ చిందం సదానందం, టీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బూపెల్లి మొగిళి, నాయకులు పెయ్యల కుమార్, దూబాసి శ్రీనివాస్, తుంగాని సమ్మయ్య, వెలమరెడ్డి సంజీవరెడ్డి, కాంతయ్య, రాయగట్టు పాల్గొన్నారు.

ముగ్గురు అంగన్‌వాడీ టీచర్లకు మెమోలు

సాక్షి ఎఫెక్ట్..

మంథని: మంథని ప్రాజెక్టు పరిధిలోని ముగ్గురు అంగన్‌వాడీ టీచర్లకు మెమోల జారీకి ఆదేశించినట్లు డీపీపీవో పద్మశ్రీ తెలిపారు. 'మంథనిలో అంగన్‌వాడీ అధ్వాన్నం' శీర్షికన వచ్చిన కథనంపై స్పందించిన సీడీపీవో మంథనిలో 8 కేంద్రం మూసివేసిన అంగన్‌వాడీ టీచర్, అలాగే తనకు బదులుగా తన తల్లిని విధుల్లో ఉంచిన మరో కేంద్రంతోపాటు కూచిరాజ్‌పల్లిలో పిల్లలు తక్కువగా ఉండడంపై సంజాయిషీ కోరారని సూపర్‌వైజర్లకు సూచించినట్లు తెలిపారు.

బంద్‌లో పాల్గొన్న బ్యాంకులు

కమాన్‌పూర్: దేశవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ, కేడీసీసీ బ్యాంకులు బంద్ పాటించాయి. ఉద్యోగుల సమ్మె మూలంగా బ్యాంకుల తాళాలు తీయలేదు. బ్యాంకులు పని చేయడం లేదని తెలియని ఖాతాదారులు దూర ప్రాంతాల నుంచి వచ్చి వెనుదిరిగి వెళ్లారు.

బోధన అభ్యాసన అమలు తీరు పరిశీలన

ముత్తారం: మండలంలోని మైదంబండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య బోధన అభ్యాసన అమలు తీరును మంగళవారం పరిశీలించారు. రీడింగ్, రైటింగ్, సెంటెన్‌టేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులకు తెలుగులో సరళపదాలు, చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు ఎలా చేస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈనెల 23న మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మార్సీ కార్యాలయంలో చైల్డ్‌ఇన్ఫో, ఎల్‌ఈపీపై ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించనున్నందున మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా హాజరుకావాలని కోరారు.



విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న ఎంఈవో

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ముత్తారం: విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు బీసీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డేగ కుమార్ మంగళవారం వినతిపత్రం అందించారు. హైదరాబాద్‌లో మంత్రిని కలిసిన కుమార్ 2013–14 ఫీజురీయింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో నిరుపేద విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ చదువులు మానేయాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరినట్లు కుమార్ తెలిపారు. సంఘం నాయకులు పుట్ట నాగరాజు, కొలంపల్లి నరేశ్, రౌతు సుమన్, గిరవేన వెంకటేశ్, నస్పూరి సాయి పాల్గొన్నారు.



ఈటలకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు



ఫ్రెషర్స్‌డే హంగామా

ముత్తారం: కేశనపల్లి పంచాయతీ దరియాపూర్ శివారులోని మోడల్‌స్కూల్‌లో మంగళవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈవిద్యాసంవత్సరం పాఠశాలలో చేరిన నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

పర్యవేక్షణలోనూ 'ఆదర్శం'.. ● మోడల్ స్కూళ్లలో నిరంతర నిఘా..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడు స్కూళ్లలో సీసీ కెమెరాలు

సర్కార్ బడికి కార్పొరేట్ హంగులు

నిఘా నీడలో బడి



వీర్నపల్లి మోడల్ స్కూల్ భవనం

సర్కారు బడికి కార్పొరేట్ హంగులు దరి చేరాయి. ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించే మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం నిరంతరం నిఘాను ఏర్పాటు చేసింది. ఫలితంగా పర్యవేక్షణ.. భద్రత.. రేయింబవళ్లు మూడో కన్ను నిఘా ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏడు మోడల్ స్కూళ్లలో ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమార్పులకు శ్రీకారం చుట్టినట్లు అయింది. మోడల్ స్కూళ్లలో నిఘా నేత్రంపై కథనం..



స్కూల్‌లోని సీసీ కెమెరాల దృశ్యాలు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం నామాపూర్, బోయినపల్లి, ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌లో ఆదర్శ పాఠశాలలను 2013 జూన్ 23న ఏర్పాటు చేశారు. ఒక్కో స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు 'ఏ', 'బీ' సెక్షన్లతో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన సాగిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో 500 నుంచి 700 మంది విద్యార్థులున్నారు. వీరిపై నిరంతరం నిఘా ఉంచేందుకు ఆరు నెలల క్రితం ఒక్కో పాఠశాలలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందు కోసం రూ.50 వేలు వెచ్చించారు. ఉపాధ్యాయుల కదలికలు, పిల్లల ప్రవర్తన, విద్యాబోధనను నిరంతరం పర్యవేక్షించేందుకు అవకాశం ఏర్పడింది. నిఘా నీడలో పిల్లలు ఎంతో క్రమశిక్షణలో ఉండేందుకు వీలు కలిగింది. సీసీ కెమెరాలతో తరగతి గదితో పాటు స్కూల్ ఆవరణపైనా నిఘా ఉంటుంది. పక్షం రోజుల పాటు సీసీ కెమెరా పుటేజీ అందుబాటులో ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని చూసేందుకు అవకాశం ఉంది. జిల్లాలోని మోడల్ స్కూళ్ల భవనాలను రూ. 4 కోట్లు, హాస్టల్ భవనాన్ని రూ.1.40 కోట్లతో నిర్మించారు. భవనాల్లో మౌలిక వసతులు కల్పించారు. సీసీ కెమెరాలతో మోడల్ స్కూళ్లలో కార్పొరేట్ హంగులు కనిపిస్తున్నాయి.

నెరవేరుతున్న సదాశయం

ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుంది. ఇప్పటికిప్పుడు ఎన్ని బడిబాటలు పెట్టినా.. సమాజంలో సర్కారు బడిపై అదే బలమైన ముద్ర ఉంది. మోడల్ స్కూళ్లను ప్రారంభించడంతో పేద, మధ్యతరగతి వర్గాల్లో మళ్లీ సర్కారు చదువులపై క్రేజ్ పెరిగింది. మోడల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం బోధన ఉండడంతో ఆసక్తి పెరిగింది. ఈ విధానంతో సర్కారు సదాశయం నేరవేరుతోంది. మోడల్ స్కూళ్ల రాకతో పల్లెల్లోని సర్కారు బడిలో పిల్లలు కరువయ్యారు. అటు హాస్టల్ వసతి.. ఇటు అందమైన భవనం.. ఆంగ్ల మాధ్యమంలో బోధన... మెరుగైన ఫలితాలు రావడంతో మోడల్ స్కూళ్లపై ఆసక్తి పెరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరం నిఘాతో తల్లిదండ్రుల్లోనూ ఓ నమ్మకం కలుగుతోంది

అన్నింటా రాణిస్తున్నాం



మాది ఎల్లారెడ్డిపేట మండలం పదిర. నేను ఆరో తరగతి నుంచి వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో చదువుతున్నాను. మా నాన్న గీత కార్మికుడు. చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నాం. సీసీ కెమెరాలు రావడంతో క్రమశిక్షణ పెరిగింది.

– కోన అశ్రిత, పదిర

అల్లరి తగ్గింది



వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో విద్యాబోధన బాగుంది. మా నాన్న బీడీ కంపెనీ టేకేదార్. అమ్మ గృహిణి. సీసీ కెమెరాల ఏర్పాటుతో తరగతిగదిలో అల్లరి తగ్గింది. నేను ఏడో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నా. మంచి వాతావరణం ఉంది.

– వి.భానుప్రసాద్, గొల్లపల్లి

బహుముఖ ప్రయోజనాలు



మోడల్ స్కూల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుతో బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. నిరంతర పర్యవేక్షణకు అవకాశం ఏర్పడింది. తరగతి గదితో పాటు, స్కూల్ ఆవరణపై నిఘా ఉంటుంది. పిల్లల చదువులపైనా ఓ కన్నేసి ఉంచినట్లు అవుతుంది.

– ఎం.నారాయణగౌడ్, ప్రిన్సిపాల్

జ్యోతినగర్(రామగుండం): కరీంనగర్‌కు చెందిన రాజయ్య ఓ లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బెంగళూర్‌కు లోడ్‌తో లారీ తీసుకెళ్లాడు. అక్కడికి చేరుకునే లోపే ఇంటివద్ద తన తండ్రి మరణించాడని ఫోన్ వచ్చింది. కంగారు పడిన ఆయన ట్రాన్స్‌పోర్టు ఓనర్‌కు ఫోన్ చేసి తన తండ్రి చనిపోయాడని, వెనక్కి తిరిగి వస్తానని తెలిపాడు. లారీలోడ్ బెంగళూర్‌లో దింపి తిరిగి కరీంనగర్‌కు తీసుకువచ్చాకే విధుల్లోంచి దిగాలని యజమాని హుకూం జారీ చేశాడు. దిక్కుతోచని పరిస్థితుల్లో నాలుగు రోజుల తరువాత తన తండ్రి శవాన్ని చివరిచూపు చూసుకున్నాడు రాజయ్య.

ఇది ఒక్క రాజయ్య పరిస్థితే కాదు ప్రతి లారీ డ్రైవర్, క్లీనర్ నిత్యం అనుభవిస్తున్న వ్యథ. లారీనే వీరి ప్రపంచం. ఒక్కసారి స్టీరింగ్ పడితే కుటుంబం , ఇంటికష్టాలను మరిచి సరుకులను సురక్షితంగా గమ్యానికి చేర్చడమే లక్ష్యంగా పని చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్ల జీవనంపై ప్రత్యేక కథనం..







బతుకు చిత్రం

బతుకు చక్రం

లారీల్లోనే సగం జీవితం ● ఆపద వస్తే ఆదుకునే వారు కరువు ● పొట్టకూటికోసం కుటుంబాలకు దూరం ● దుర్భర జీవనంలో లారీడ్రైవర్లు, క్లీనర్లు

సుదూర ప్రయాణం

సామగ్రి, సరుకులు తీసుకెళ్లే లారీలు, వ్యాన్లు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటాయి. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి సరుకులు తీసుకెళ్తుంటాయి. బొగ్గు, కూరగాయలు, కోళ్లు, ఇతర సామాన్లు రవాణా చేస్తుంటాయి. వీటిని ఆయా ప్రాంతాలకు చేరవేయడంలో డ్రైవర్లు, క్లీనర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరికి ప్రాంతాలను బట్టి నెలసరి వేతనం డ్రైవర్‌కు 12000, క్లీనర్‌కు 6నుంచి 9 వేల వరకు ఇస్తుంటారు. వీరు నిత్యం 300 నుంచి 400 కిలోమీటర్ల సుదూర ప్రయాణం చేస్తుంటారు. ఒక్కోసమయంలో అత్యవసర సరుకులు ఉంటే 24గంటల్లోనే సరుకులు అక్కడ దిగుమతి చేయాల్సి ఉంటుంది. సరుకులను బట్టి అత్యధికంగా చంద్రాపూర్, పూణే, మహరాష్ట్ర, తమిళనాడు, బెంగళూరు, బెంగాల్, కోల్‌కతాకు రవాణా చేస్తుంటారు.

పక్షం రోజులకు ఇంటిముఖం

లారీడ్రైవర్లు, క్లీనర్లకు పక్షం రోజుల డ్యూటీ ఉంటుంది. వీరు డ్యూటీకి వెళ్లేప్పుడు భార్యపిల్లలు, తల్లిదండ్రులను పలకరించి వెళ్తుంటారు. ఇంటినుంచి డ్యూటీకి వెళ్లేప్పుడు ముఖంలో బలవంతపు చిరునవ్వుతో బయల్దేరుతారు. డ్యూటీఎక్కి స్టీరింగ్ పట్టగానే ఇంటిని మరిచిపోతారు. పిల్లలు ఏం చేస్తున్నారో, తల్లిదండ్రులు ఎలా ఉన్నారో, భార్య సరుకులు లేక ఎలాంటి ఇబ్బందులకు గురి అవుతుందో అనేవి ఏవి ఆలోచించరు. లారీల్లో లోడ్ చేసిన లక్షల విలువైన సామగ్రిని గమ్యస్థానానికి చేర్చేవరకు తమ ఏకాగ్రతను కోల్పోరు. లోడ్ దించిన తరువాతనే ఇంటికి బయల్దేరి వెళ్తారు. లైన్‌బండ్లు నడిపే లారీ డ్రైవర్లు, క్లీనర్లు పక్షం రోజుల తరువాత ఇంటికి చేరుకుంటారు.

హోటల్ తిండే దిక్కు

సరుకులు తీసుకెళ్లే లారీ డ్రైవర్లు ఎక్కువగా హోటల్‌లోనే భోజనం చేస్తారు. సరుకులు గమ్యస్థానానికి చేర్చాలనే ఆత్రుతతో వీరు సమయానికి భోజనం చేయరు. ఎక్కడో ఒక్క చోట ఆగి భోజనం చేయడం వల్ల ఉప్పులేని కూరలు, కల్తీ నూనెలతో వండే వంటకాలను తిని ఆనారోగ్య భారిన పడుతున్నారు. మరికొంత మంది దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు హోటల్లో భోజనం చేసే వీలు లేక సరుకులు వెంట తీసుకెళ్తారు. ఎక్కడో ఒకచోట లారీలను పక్కకు నిలుపుకుని వంట చేసుకుని కడుపు నింపుకుంటారు.

అడుగడుగునా ఇబ్బందులే

దూర ప్రాంతాలకు వెళ్లే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు అడుగడుగునా ఇబ్బందులు, వ్యయ ప్రయాసాలు ఎదురవుతాయి. ఆర్టీఏ, పోలీసుల నుంచి నిరంతరం ఇబ్బందులు ఎదురవుతాయి. వాహనాలు తనిఖీ చేసే ఆర్టీఏ, పోలీసుల అధికారులు వీరిని వేధింపులకు గురి చేస్తారు. ముక్కుముఖం తెలియని ప్రాంతంలో అధికారులు లారీలను నిలిపివేస్తారు. బండి ధృవపత్రాలు, పర్మిట్, ఓవర్‌లోడు, చివరికి యూనిఫాం సాగుతో ఎంతోకొంత గుంజడానికి యత్నిస్తారు.ఇవ్వకుంటే కేసులు రాస్తారు. లేకుంటే లారీలను స్టేషన్లకు, కార్యాలయాలకు తరలించి రోజుల తరబడి అక్కడే నిలిపివేస్తారు. దిక్కుతోచనిస్థితిలో లారీ డ్రైవర్లు వేరే ప్రాంతంలో ఉన్న ఓనర్లకు సమాచారం అందించి సొమ్ము తీసుకొచ్చే వరకు నిద్రాహారాలు మాని వేచి చూస్తారు.జేబులో చిల్లిగవ్వ లేక, రోడ్లపై జాగారం చేస్తుంటారు. అటవీ ప్రాంతాల్లో అయితే వీరి కష్టాలు వర్ణణాతీతంగా ఉంటాయి. రాత్రి సమయంలో అక్కడ లారీ చెడిపోతే బిక్కుబిక్కున కాలం వెల్లదీస్తుంటారు లారీ డ్రైవర్లు.

లారీనే మాకు అన్నీ..



ఇంటి నుంచి బయటకు వెళితే లారీనే మాకు అన్నీ. వాన వచ్చినా, ఎండ కొట్టినా మాకు సర్వస్వం మా వద్ద ఉన్న లారీనే. అన్నం వండుకోవడం, కూర చేసుకోవడం సరదాగా అందరం కలిసి ఒక చోట భుజించడం మాకు దినచర్యలో ఓ భాగం. మాకు ఆపదలు వస్తే పట్టించుకునే వారు తక్కువ శాతం మంది ఉంటున్నారు.

– రాజు, క్లీనర్, దేవాపూర్


పదిహేను రోజుల పాటు ప్రయాణం



ఇంటి నుంచి వాహనంపై డ్యూటీకి వస్తే పది రోజులకు పైగా బయటనే ఉంటాము. వాహనంలోనే గ్యాస్‌స్టవ్, వంట పాత్రలు అన్ని వెంట తీసుకు పోతాం. భోజనం సమయంకు గంట ముందు వసతి ఉన్న వద్ద వాహనం నిలిపి డ్రైవర్, హెల్పర్లము కలిసి వంట చేసుకుంటాం. హోటళ్లలో తింటే మాకు వచ్చే సగం ఆదాయం అటే పోతుంది.

– హమీద్, క్లీనర్, ఉత్తరప్రదేశ్

ప్రభుత్వం ఆదుకోవాలి



వాహనాలపై పని చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రమాదం జరిగితే మమ్మల్ని సరిగ్గా పట్టించుకోరు. మేము రోడ్డుపై నిబంధనల ప్రకారం వెళ్లినా చిన్న వాహనాల వారు వచ్చి లారీలనుఏ ఢీకొంటే పెద్ద వాహనం కాబట్టి మాపైనే కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణం అంటే మాకు ప్రాణ సంకటంగా మారింది.

– బాలకృష్ణ, డ్రైవర్, మందమర్రి

లాంగ్ జర్నీతో కుటుంబాలకు దూరం



లాంగ్ జర్నీతో కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నాము. భారీ యంత్రాలను తీసుకెళ్లాలంటే మేము ఇంటిని, ఇల్లాలును మరిచి లారీపైనే దృష్టి పెట్టి క్షేమంగా, సురక్షితంగా గమ్యానికి చేరుస్తాము. ఇంటి కష్టాలను మేము పట్టించుకోవడంలేదని భాధగా ఉంది. జీవించాలంటే కష్టపాలి కదా అనే విధంగా బతుకు వెళ్లదీస్తున్నాము.

– బాలకృష్ణన్, డ్రైవర్, తమిళనాడు



కడసారి చూపులకు దూరం

దూర ప్రాంతాలకు సరుకులు తీసుకెళ్లే డ్రైవర్లు పక్షం రోజులకు గానీ ఇంటికి వెళ్లరు. దీంతో ఇంటి వద్ద ఏం జరిగినా అందుబాటులో ఉండరు. తమ భార్యాపిల్లలు అనారోగానికి గురైనా, దగ్గరి బంధువులు, స్నేహితులకు ప్రమాదం సంభవించినా, దగ్గరి వారు ఎవరైనా మరణించినా కడచూపులకు కూడా నోచుకోని బతుకులు లైన్‌బండ్ల డ్రైవర్లవి. ఒక్కసారి లారీ ఎక్కితే పక్షం రోజులకు గానీ ఇంటికి చేరని దుర్భవ జీవితం వారిది.

పండుగరోజు విధులే..

ఒక ప్రాంతం నుంచి మరొక రాష్ట్రానికి వెళ్లే కోళ్ల వాహనాలు, ఇతర వస్తువులు రవాణా చేసే డ్రైవర్లు పండుగ రోజుల్లో బిజీగా గడుపుతారు. పండుగ రోజు ఇంటి వద్ద ఉంటామంటే వారికి కుదరదు. యజమానులు సైతం దీనికి అంగీకరించరు. పండుగ రోజులను బేస్ చేసుకుని చేసే వ్యాపారస్తులకు తప్పని సరిగా గడువు లోపు సరుకులు అందించాల్సి ఉంటుంది. దీంతో ఏ పండుగ వచ్చినా డ్రైవర్లు, క్లీనర్లు విధుల్లో ఉండాల్సిన పరిస్థితే. పండుగ రోజు భార్యపిల్లలు, తల్లిదండ్రులతో సంతోషంగా పడపలేని దుస్థితి. వారితో కలిసి పండుగ భోజనం చేయలేని పరిస్థితి.

చచ్చినా దిక్కులేదు..

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా లారీ ప్రమాదాలు జరుగుతుంటాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఎక్కడో మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదంలో మరణిస్తాడు. అతడిని కనీసం తాకడానికి కూడా అక్కడ దిక్కుండరు. శవాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి ఎవరూ ఉండరు. వారి భార్యా పిల్లలకు చేయూతనివ్వడానికి యజమానులు ముందుకు రారు. దీంతో లారీ ప్రమాదంలో మృతి చెందిన చాలా మంది డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

సరదాగా నేర్చుకున్నదే.. జీవితమై..

సరదాకోసం నేర్చుకున్న డ్రైవింగ్ జీవితం అయ్యిందని పలువురు లారీ డ్రైవర్లు అంటున్నారు. లారీ డ్రైవింగ్ ఇప్పుడు జీవితం అయ్యిందని, వేరే పని చేయలేక పోతున్నామని అంటున్నారు. గంటల తరబడి లారీ నడిపితే వెన్ను ముకనొప్పి వస్తుందని, జ్వరాల బారిన పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.50 ఏళ్లు పైబడితే నిల్చోవడానికి కూడా ఓపిక లేకుండా పోతుందని, తమ ముందు తరాల వారు ఈ వృత్తిలోకి రావద్దని కోరుతున్నారు.

